PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 210 | విజయవాడ, శుక్రవారం 3 మార్చి 2023 | 6 + 8 పేజీలు వెల : 5.50
Vol No | Vijayawada, Friday 3 March 2023 | Rs

స్వాగతం.. సుస్వాగతం



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి
శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి

ఎడ్వాంటేజ్
ఆంధ్రప్రదేశ్
వనరులు విస్తారం.. అవకాశాలు అపారం...





గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2023

మార్చి 3-4 తేదీలలో..

ఆంధ్రా యూనివర్సిటీ గ్రౌండ్స్, విశాఖపట్నం

www.advantageap.in

- 25 దేశాలు
- 46 మంది దౌత్యవేత్తలు
- 30 మంది గ్లోబల్ బిజినెస్ లీడర్స్
- 14 వేలకు పైగా ప్రతినిధులు
- ఎంఓయూలపై సంతకాలు
- 15 ఫోకస్ సెక్టార్ సెషన్స్
- 4 కంట్రీ సెషన్స్
- ఒక స్పెషల్ సెషన్
- బిజినెస్ టు బిజినెస్ ఫెసిలిటేషన్
- బిజినెస్ టు గవర్నమెంట్ ఫెసిలిటేషన్
- పెవిలియన్ ద్వారా ఏపి సామర్థ్యాల ప్రదర్శన
- 130 ఎగ్జిబిషన్ స్టాల్స్

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో నెంబర్ వన్ ర్యాంక్

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో వరుసగా గత మూడేళ్లు దేశంలోనే మొదటి స్థానం.. స్టేక్ హోల్డర్స్ ఫీడ్ బ్యాక్ ఆధారంగా నిర్వహించిన సర్వే ద్వారా ఇది సాధించడం గమనార్హం..

రెండంకెల వృద్ధి రేటు

రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తిలో 2021-22లో దేశంలోనే అత్యధికంగా 11.43 % వృద్ధిరేటు నమోదు..

పటిష్టమైన మారిటైమ్ మౌలిక సదుపాయాలు

974 కి.మీల తీరంతో దేశంలోనే 2వ అతిపెద్ద సముద్ర తీరం గల రాష్ట్రం.. ఇప్పటికే ఉన్న 6 పోర్టులు, రాబోయే 4 పోర్టులతో ఆగ్నేయాసియాకు ముఖ ద్వారంగా మన రాష్ట్రం..

పారిశ్రామిక అనుకూల వాతావరణం

పరిశ్రమ అనుకూల విధానాలు.. సమర్థ నాయకత్వంతో కూడిన ప్రభుత్వం.. దేశంలో రాబోతున్న 11 ఇండస్ట్రియల్ కారిడార్లలో 3 ఆంధ్రప్రదేశ్ లోనే..

అవార్డులు

- లీడ్స్ (లాజిస్టిక్స్) అవార్డు 2022
- ఎనర్షియా (విద్యుత్) అవార్డు 2022
- పోర్టులెడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్స్‌లో ఈటీ అవార్డు 2022

ఇవీ మా బలాలు

- విస్తారంగా భూమి లభ్యత
- అపారమైన ఖనిజ సంపద
- పుష్కలంగా నీటి వనరులు
- నిరంతర విద్యుత్ సరఫరా
- నైపుణ్యం కలిగిన యువత
- ఆరు విమానాశ్రయాలు
- రాబోయే 4 పోర్టులతో కలిపి మొత్తం 10 పోర్టులు..



ఏరోస్పేస్ & డిఫెన్స్ | అగ్రి & ఫుడ్ ప్రాసెసింగ్ | ఆటోమోటివ్ & ఎలక్ట్రికల్ వాహనాలు | ఎలక్ట్రానిక్స్ & ఐటీ | ఆరోగ్య భద్రత & వైద్య పరికరాలు | పరిశ్రమలు & లాజిస్టిక్స్ మౌలిక వసతులు | MSME లు, స్టార్టప్‌లు & నూతన ఆవిష్కరణలు | పెట్రోలియం & పెట్రో కెమికల్స్ | ఫార్మాస్యూటికల్స్ & లైఫ్ సైన్సెస్ | పునరుత్పాదక శక్తి | విద్య & నైపుణ్యాభివృద్ధి | వస్త్రాలు & దుస్తులు | పర్యాటకం & ఆతిథ్యం

శ్రీ. గుడివాడ అమర్‌నాథ్, పరిశ్రమలు, మౌలిక వసతులు, పెట్టుబడులు, వాణిజ్యం మరియు ఐటీ శాఖా మాత్యులు

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఓటు వినియోగించుకునేందుకు అవకాశం కల్పించాలి

- ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం ఆదేశాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లుగా నమోదైన వారికి తమ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి ముకేష్ కుమార్ మీనా ఆదేశించారు. మూడు పట్టభద్రుల, రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికలు జరగనున్నాయని పేర్కొన్నారు. పట్టభద్ర, ఉపాధ్యాయ ఓటర్లుగా నమోదు చేసుకున్న వారికి ఈ ఎన్నికల్లో పాల్గొనేందుకు అవకాశం ఇవ్వాలని ప్రైవేట్ యాజమాన్యాలకు, పరిశ్రమలు, ఇతర సంస్థలకు ఆదేశించారు.

మస్కట్‌లో చిక్కుకున్న సిక్కోలు వాసులు

- స్వగ్రామానికి తీసుకురావాలి : బాధిత కుటుంబ సభ్యులు

ప్రజాశక్తి - పలాస (శ్రీకాకుళం)

ఉపాధి నిమిత్తం సిక్కోలు నుంచి మస్కట్‌కు వలస వెళ్లిన సుమారు 30 మంది కార్మికులు అక్కడ తిండీ, తిప్పలు లేకుండా ఆకలితో అలమటిస్తున్నారని, వారిని స్వగ్రామానికి తీసుకురావాలని బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాకుళం జిల్లా పలాస టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషను వజ్రపుకొత్తూరు మండలం మంచినీళ్లపేట వాసులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు పి.లక్ష్మమ్మ, జాడుపల్లి మీనా కుమారి మాట్లాడుతూ జాడుపల్లికి చెందిన భాస్కరరావు, హుకుంపేటకు చెందిన వంక మాధవరావు, వంక ముకుంద, మంచినీళ్లపేటకు చెందిన డి.సాయి, భావనపాడుకు చెందిన పి.మోహన్‌రావు ఇలా సుమారు 30 మంది కార్మికులు ఆరు నెలల క్రితం మస్కట్‌కు ఉపాధి నిమిత్తం వలస వెళ్లారని తెలిపారు. ఆరు నెలలుగా వారికి యాజమాన్యం జీతాలు ఇవ్వడం లేదని వాపోయారు. తినడానికి తిండి లేక వారు అవస్థలు పడుతున్నారని విలపించారు. దీనికి స్పందించిన గౌతు శిరీష ఈ విషయాన్ని శ్రీకాకుళం ఎంపి రామ్మోహన్‌నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. టిడిపి ఎన్‌ఆర్‌ఐ విభాగం ప్రతినిధులు, అక్కడి అధికారులతో చర్చించారు. వలస కూలీలను స్వదేశానికి తీసుకొచ్చేలా కృషి చేస్తామని తెలిపారు.

పారిశ్రామికవేత్తల్ని నమ్మించేందుకు కొత్త నాటకాలు

- అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నాలుగేళ్లపాటు నిద్ర నటించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పుడు గ్లోబల్ సమ్మిట్ పేరుతో రాష్ట్ర యువతను, పారిశ్రామికవేత్తల్ని నమ్మించడానికి కొత్త నాటకాలు మొదలుపెట్టారని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు విమర్శించారు. జగన్ దుర్మార్గాలు, అవినీతి గురించి తెలిసినవారెవరైనా పెట్టుబడులు పెట్టడానికి రాష్ట్రానికి వస్తారా? అని ప్రశ్నించారు. టిడిపి కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్‌లో 'రాష్ట్రంలో పరిశ్రమలపై వాస్తవ పత్రం' అనే కరపత్రాన్ని ఎమ్మెల్సీ అశోక్‌బాబు, మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబుతో కలిసి గురువారం విడుదల చేశారు. అనంతరం అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. నాలుగేళ్ల పాలనలో అవినీతి, ధనదాహంతో రాష్ట్ర పారిశ్రామిక రంగాన్ని జగన్ సర్వనాశనం చేశారని విమర్శించారు. విశాఖలో జరిగే సదస్సులో చెంపలేసుకుని పారిశ్రామికవేత్తల్ని, యువతను క్షమాపణ కోరాలని డిమాండ్ చేశారు. టిడిపి ప్రభుత్వం పారిశ్రామిక సదస్సుల్లో ఒప్పందాలతోపాటు అనేక ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటుకు శంకుస్థాపనలు చేసిందని వివరించారు. జగన్ సిఎం కావడంతో రాష్ట్రానికి రావాల్సిన పరిశ్రమలన్నీ శిలాఫలకాలకే పరిమితమయ్యాయని ఆరోపించారు. కియా కంపెనీ యాజమాన్యాన్ని జగన్, వైసిపి ఎంపి గోరంట్ల మాధవ్ బెదిరించడంతో ఆ సంస్థకు చెందిన అనుబంధ పరిశ్రమలు రాష్ట్రానికి రాకుండా వెళ్లిపోయాయని విమర్శించారు. విశాఖలో ఏర్పాటు కావాల్సిన లులూ గ్రూప్, అదానీ డేటా సెంటర్, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, రాయలసీమలో జాకీ వంటివి జగన్ దెబ్బకు తారెత్తి రాష్ట్రానికి గుడ్ బై చెప్పాయని పేర్కొన్నారు. ప్రత్యేక హోదా విషయంలో కేంద్రాన్ని ఎన్నిసార్లు నిలదీశారో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు, రాష్ట్రానికి పరిశ్రమలు రావడానికి ఎక్కడా సంబంధం లేదని చెప్పారు.

ఐఆర్‌సిటిసితో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ జట్టు

- కో బ్రాండెడ్ క్రెడిట్ కార్డ్ ఆవిష్కరణ

న్యూఢిల్లీ : ఐఆర్‌సిటిసితో కలిసి హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ కొత్త క్రెడిట్ కార్డ్‌ను ఆవిష్కరించినట్లు ప్రకటించింది. ఈ క్రెడిట్ కార్డు ఎన్‌పిసిఐ రూపే నెట్‌వర్క్ ఆధారంగా పని చేస్తుందని పేర్కొంది. దీంతో రైల్వే టికెట్ల బుకింగ్‌పై డబ్బు ఆదా చేసుకోవడంతో పాటు ఇతర ఆఫర్లు పొందవచ్చని తెలిపింది. ఈ కార్డ్ కోసం ఇరు సంస్థల్లోని ఏ వెబ్‌సైట్‌ను అయినా సందర్శించి కార్డ్‌ను పొందవచ్చని వెల్లడించింది. ఈ కో-బ్రాండెడ్ కార్డ్ మెరుగైన ఆన్‌లైన్ లావాదేవీలు, అత్యుత్తమ ప్రయోజనాలతో పాటు ప్రధాన రైల్వే స్టేషన్‌లలో కొత్తగా ఏర్పాటు చేసిన అత్యాధునిక లాంజ్‌లకు ప్రత్యేక యాక్సెస్‌ను అందిస్తుందని ఐఆర్‌సిటిసి సిఎండి రజనీ సహిజ తెలిపారు.



అనంతపురంలో ఖాళీ గ్యాస్ సిలిండర్లను మోస్తూ నిరసన తెలుపుతున్న సిపిఎం నేతలు



ప్రకాశం జిల్లా చీరాలలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

గ్యాస్ ధర పెంపుపై నిరసనలు

- భారాలకు వ్యతిరేకంగా ర్యాలీలు, ధర్నాలు
- రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం ఆందోళనలు

ప్రజాశక్తి-యంత్రాంగం

గ్యాస్ ధర పెంపును నిరసిస్తూ సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యాన రాష్ట్ర వ్యాప్తంగా గురువారం ఆదోళనలు జరిగాయి. పలు చోట్ల గ్యాస్ సిలిండర్లను నెత్తిన పెట్టుకుని ర్యాలీ చేపట్టారు. ఖాళీ సిలిండర్లను ప్రదర్శిస్తూ నిరసనలు తెలిపారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోపుతున్న భారాలకు వ్యతిరేకంగా ప్రజా పోరు ఆగదని నాయకులు హెచ్చరించారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.

ప్రకాశం జిల్లా చీరాల గడియారం సెంటర్లో చేపట్టిన ధర్నాలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రమాదేవి మాట్లాడుతూ.. దేశ సంపద అయిన రైల్వే, పోర్టు, అడవులు, గ్యాస్, ఇలా అన్ని వ్యవస్థలను అదానీకి కట్ట బెడుతూ ప్రజలపై భారాలు మోపుతున్నారని విమర్శించారు. కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం దేశ సంపదను దోచిపెడుతున్నారని అన్నారు. గ్యాస్ ధరలు పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తున్న మోడీ సర్కారును గద్దె దింపాలని ప్రజలకు పిలుపునిచ్చారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. అనంతపురంలో సప్తగిరి సర్కిల్ నుంచి టవర్ క్లాక్ వరకు గ్యాస్ సిలిండర్లను నెత్తిన పెట్టుకుని ర్యాలీ చేపట్టారు. కడపలో చెత్త బండిలో గ్యాస్ సిలిండర్ వేసి నిరసన తెలిపారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో రహదారిపై బైఠాయించి ఆందోళన చేశారు. నిడమర్రు, కాజ, పెదకాకానిలో ఖాళీ సిలిండర్లతో నిరసన ప్రదర్శనలు చేపట్టారు. తెనాలి మండలం జగ్గడిగుంటపాలెంలో మహిళలు ఆందోళన చేశారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. గ్యాస్ ధరలు తగ్గించాలని కోరుతూ యడ్లపాడులో తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఎన్‌టిఆర్, కృష్ణా జిల్లాల వ్యాప్తంగా ఆందోళనలు చేశారు. తిరుపతిలోని సుందరయ్య నగర్ సర్కిల్‌లో పూజ గదిలో ఖాళీ సిలిండర్‌ను పెట్టి వినూత్నంగా నిరసన తెలిపారు. విశాఖ జిల్లాలోని తగరపువలస, తాడిచెట్లపాలెం జంక్షన్లలోనూ, అల్లూరి జిల్లా విఆర్.పురం మండలం రేఖపల్లిలోనూ, రాజవొమ్మంగి మండలం డి.మల్లవరంలోనూ, పాడేరులో నిరసనలు చేపట్టారు. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండల కేంద్రంలో ఖాళీ గ్యాస్ సిలిండర్‌తో ధర్నా చేశారు. ఏలూరులో గ్యాస్ సిలెండర్‌ను మోస్తూ, పెదపాడులో గ్యాస్ సిలిండర్లను రోడ్డుపై పెట్టి నిరసనలు తెలిపారు. కొయ్యలగూడెంలో రాస్తారోకో నిర్వహించారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరులో ధర్నా నిర్వహించారు. విజయనగరం రామకృష్ణా నగర్‌లో వీధుల్లో గ్యాస్ సిలిండర్‌ను ఉంచి నిరసన తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లాలో ఆందోళనలు కొనసాగాయి. నంద్యాల జిల్లా ఆత్మకూరులో ఆందోళనలు చేశారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం శ్యామలాసెంటర్, కొవ్వూరు, నిడదవోలులో ధర్నాలు చేశారు.

సమస్యల పరిష్కారం కోసమే ఉద్యమం

- ఎపి జెఎసి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - ఏలూరు టౌన్


ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, రిటైర్డు, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ఆర్థిక, ఆర్థికేతర సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 9న ఉద్యమం చేపడుతున్నట్లు ఎపి జెఎసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు తెలిపారు. పిఆర్‌సి అమలులో భాగంగా గతేడాది ఫిబ్రవరి 11న జరిగిన ఉద్యమం సందర్భంగా ముఖ్యమంత్రి, మంత్రివర్గ ఉపసంఘం అంగీకరించిన డిమాండ్ల అమలులో ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిని నిరసిస్తూ ఈ నెల 9 నుంచి ఏప్రిల్ 3వ తేదీ వరకు దశలవారీగా ఉద్యమానికి సిద్ధపడినట్లు తెలిపారు. ఏలూరులోని రెవెన్యూ భవన్‌లో ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల నాయకులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు, పెన్షన్ ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. అరియర్స్, డిఎ బకాయిలు, కొత్త డిఎ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్లు, మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు సకాలంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆర్థికపరమైన అంశాలన్నింటిపై స్పష్టంగా లిఖితపూర్వకంగా హామీ ఇవ్వాలని, దీర్ఘకాలికంగా పరిష్కారం కాని ఆర్థికేతర సమస్యలను కూడా తక్షణమే పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో ముందుగా ప్రకటించిన ఉద్యమ కార్యాచరణ ప్రకారం ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశం ప్రారంభంలో ఎపిపిటిడి(ఆర్‌టిసి) ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.రావు మృతికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పలిశెట్టి దామోదరరావు తదితరులు పాల్గొన్నారు.

వివేకా కేసులో విచారణ వేగవంతం

- పిబిసి ఉద్యోగిని విచారించిన సిబిఐ

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు విచారణ వేగవంతమైంది. పులివెందుల బ్రాంచ్ కెనాల్ ఉద్యోగి సుధాకర్‌ను గురువారం సిబిఐ బృందం కడప సెంట్రల్ జైలులోని గెస్ట్‌హౌస్‌లో విచారించింది. సుమారు రెండు గంటలపాటు సుధాకర్‌ను ప్రశ్నించింది. ఎంపి వైఎస్.అవినాష్‌రెడ్డితో ఫొటో దిగిన విషయమై ప్రత్యేకంగా ప్రశ్నించినట్లు సమాచారం. హత్య జరిగిన రోజున వైఎస్ వివేకా ఇంటికి చేరుకున్న వ్యక్తులపై సిబిఐ దృష్టి సారించినట్లు తెలుస్తోంది.



ఎంవిఎస్ స్కూల్ ఏర్పాటు స్ఫూర్తిదాయకం

- ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి - గుంటూరు

పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని అభ్యుదయ, వామపక్ష వాదులంతా కలిసి పాఠశాలను ఏర్పాటు చేయడం, దాన్ని మరింతగా అభివృద్ధి చేయటం స్ఫూర్తిదాయకమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ పూర్వ విద్యార్థుల సహకారంతో గుంటూరులోని పుచ్చలపల్లి సుందరయ్య నగర్‌లో ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ ఎంవిఎస్ కోటేశ్వరరావు మెమోరియల్ స్కూల్ అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రధాన భవనాన్ని సజ్జల రామకృష్ణారెడ్డి, పాఠశాల అభివృద్ధికి అహర్నిశలు పనిచేసిన చిటిపోతు హరిబాబు పేరుతో నిర్మించిన స్మారక బ్లాక్‌ను స్థానిక ఎమ్మెల్యే మేకతోటి సుచరిత ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అధ్యక్షత వహించారు. సజ్జల మాట్లాడుతూ.. ఎంవిఎస్ కోటేశ్వరరావు ఆశయం కోసం తోటి మిత్రులంతా కలిసి, దాతల సహకారంతో స్కూల్‌ను దినదినాభివృద్ధి చేయడం అభినందనీయమని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలకు ప్రభుత్వం నుంచి సహకారం ఉంటుందని చెప్పారు. సుచరిత మాట్లాడుతూ.. ఇక్కడి బోధనా విధానం వినూత్నంగాను, విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచే విధంగానూ ఉందన్నారు. లక్ష్మణరావు మాట్లాడుతూ.. 2016లో ఏర్పాటైన ఈ పాఠశాల ప్రస్తుతం తొమ్మిదవ తరగతి వరకు విద్యను అందిస్తుందని, 330 మంది విద్యార్థులతో దినదినాభివృద్ధి చెందుతోందని తెలిపారు. పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి ఎడ్యుకేషనల్ ఫార్వర్డ్ సంస్థ చైర్మన్ గూడెం ప్రసాద్ రూ.80 లక్షలు అందచేశారన్నారు. కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యులు పి.మధు, ఎమ్మెల్సీలు డొక్కా మాణిక్య వరప్రసాద్, లేళ్ల అప్పిరెడ్డి, ఎమ్మెల్యేలు మద్దాళి గిరిధర్, మహ్మద్ ముస్తఫా పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను వేధించడం తగదు

- యువగళం పాదయాత్రలో నారా లోకేష్

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

సిపిఎస్ రద్దు విషయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాటతప్పి మడమతిప్పారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. యువగళం పేరుతో లోకేష్ చేపట్టిన పాదయాత్ర 32వ రోజుకు చేరుకుంది. గురువారం ఉదయం తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలంలోని గుమ్మడివారి ఇండ్లు విడిది కేంద్రం నుంచి పాదయాత్ర ప్రారంభమైంది. పోలవరపువారి ఇండ్లు, దామలచెరువు, కొండేపల్లి, మొగరాల మీదుగా పుంగనూరు వరకు పాదయాత్ర సాగింది. గుమ్మడివారి ఇండ్లులోని విడిది కేంద్రం వద్ద యుటిఎఫ్, నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో లోకేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలోని సైకో ప్రభుత్వం ఉపాధ్యాయులను వేధించడమే పనిగా పెట్టుకుందన్నారు. డిమాండ్ల సాధన కోసం పోరాడిన ఉపాధ్యాయులు, ఉద్యోగులపై అక్రమ కేసులు బనాయించడం నియంతృత్వ పోకడలకు నిదర్శనమన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొంతెత్తి నిలదీస్తే వారిని పలు రకరకాలుగా వేధించడం జగన్మోహన్‌రెడ్డికి అలవాటుగా మారిందని తెలిపారు. గురువులను దొంగలుగా చిత్రీకరిస్తూ తప్పుడు కేసులు బనాయించడం జగన్‌మోహన్‌రెడ్డి నీచత్వానికి నిదర్శనమన్నారు. న్యాయమైన హక్కుల కోసం ఉపాధ్యాయులు చేసే పోరాటానికి టిడిపి అండగా ఉంటుందని తెలిపారు. టిడిపి అధికారంలోకి వచ్చాక జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం బనాయించిన తప్పుడు కేసులు, సస్పెన్షన్లను ఎత్తేస్తామని హామీ ఇచ్చారు. బందార్లపల్లెలో ఆయన మాట్లాడుతూ గుంతలు కూడా పుడ్చలేని స్థితిలో వైసిపి ప్రభుత్వం ఉందన్నారు. రోడ్లు వేయడం, అభివద్ధి చేయడం జగన్‌కు చేతకాదన్నారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన తరువాత రోడ్డు వేస్తామని తెలిపారు. దామలచెరువులో ముస్లిం పెద్దలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ రంజాన్ తోఫా రద్దు చేశారన్నారు. మైనార్టీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, వ్యాపారులకు రుణాలు ఇవ్వడం లేదన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. కొండేపల్లిలో రైతులతో మాట్లాడుతూ జగన్‌రెడ్డి రైతులేని రాజ్యాన్ని తీసుకొచ్చారని విమర్శించారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక వ్యవసాయ పెట్టుబడిని తగ్గిస్తామని, వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తామని తెలిపారు. పాదయాత్ర గురువారం సాయంత్రానికి పుంగనూరు నియోజకవర్గం పులిచెర్ల మండలం కొమ్మిరెడ్డి పల్లికి చేరుకుంది. రాత్రికి అక్కడే ఏర్పాటు చేసిన విడిది కేంద్రంలో లోకేష్ బస చేశారు. పాదయాత్రలో మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న నారా లోకేష్

రేణుకా చౌదరివి చౌకబారు విమర్శలు : వైసిపి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై కేంద్ర మాజీ మంత్రి రేణుకాచౌదరి చౌకబారు విమర్శలు చేయడం తగదని వైసిపి నాయకులు కొత్తపల్లి రజని చౌదరి పేర్కొన్నారు.

తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో గురువారం ఆమె మీడియాతో మాట్లాడారు. విశాఖపట్నంలో జరగనున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌కు వస్తున్న ఆధరణను పక్కదారి పట్టించేందుకు చంద్రబాబు కుట్రపూరితంగా రేణుకా చౌదరితో మాట్లాడిస్తున్నారని అన్నారు. రేణుకా చౌదరికి పోటీచేసే దమ్ముంటే ఎక్కడ నుంచైనా పోటీచేసి డిపాజిట్ తెచ్చుకోవాలన్నారు.

రూ.1,702 కోట్ల బకాయిలు ఇవ్వండి

- పౌర సరఫరాలశాఖ మంత్రి నాగేశ్వరరావు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

2012-18కి సంబంధించి రాష్ట్రానికి రావాల్సిన రూ.1,702 కోట్ల బకాయిలను ఇవ్వాలని కేంద్ర మంత్రి పియూష్ గోయల్‌ను రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు కోరారు. గురువారం ఎపి భవన్‌లోని గురజాడ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మంత్రి నాగేశ్వరరావు మాట్లాడారు. అన్ని రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాల పౌర సరఫరాల శాఖ మంత్రుల సమావేశంలో కేంద్ర మంత్రి పియూష్ గోయల్‌ను కలిశానన్నారు. రాష్ట్రానికి సంబంధించి పెండింగ్‌లోని అంశాలపై చర్చించామన్నారు. స్మార్ట్ పిడిఎస్‌లో భాగంగా దేశంలోనే మొదటి కమాండ్ కంట్రోల్ రూమ్ (సిసిఆర్) ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేశామని తెలిపారు. సిసిఆర్‌ల ద్వారా ధాన్యం పొలం నుంచి బియ్యంగా రేషన్ షాప్‌లను చేరేదాకా జియో-ట్యాగ్‌ల ద్వారా ట్రాక్ చేయబడుతుందని తెలియజేశారు. రైస్ మిల్లుల్లో సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా అవినీతి, కల్తీని నివారించగలుగుతున్నామని పేర్కొన్నారు. కేరళకు 'జయ బోండాల్' రకం ఉప్పుడు బియ్యం కర్ణాటక నుండి ఎగుమతి అవుతోందని, అయితే ఆంధ్రప్రదేశ్‌లో పండిన బియ్యం నాణ్యత, రుచి వాటికి లేని కారణంగా కేరళ ఎపి నుంచి దిగుమతి కోసం చర్చించిందని వివరించారు. కేరళకు ఉప్పుడు బియ్యం ఎగుమతికి చర్యలు తీసుకుంటామన్నారు. ఇది వరకు రాష్ట్రంలోని పలు జిల్లాలకే పరిమితమైన ఫోర్టిఫైడ్ బియ్యం ఇప్పటి నుంచి అన్ని జిల్లాలకు సరఫరా అవుతుందని స్పష్టం చేశారు.

PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

సిటీ

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 210 | విజయవాడ, శుక్రవారం 3 మార్చి 2023 | 6 + 8 పేజీలు వెల : 5. 50

Vol No | Vijayawada, Friday 3 March 2023 | Rs

ఎంవిఎస్ స్కూల్ ఏర్పాటు స్ఫూర్తిదాయకం

- ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి

లోపలి పేజీలో..

ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు మృతి



ప్రజాశక్తి - గన్నవరం

కృష్ణాజిల్లా మచిలీపట్నం టిడిపి సీనియర్ నేత, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు (65) కన్నుమూశారు. గుండెపోటుతో జనవరి 28న విజయవాడలోని రమేశ్ ఆసుపత్రిలో చేరిన ఆయన నెల రోజులుగా చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య శివపార్వతి, కుమారులు బచ్చుల సుబ్రహ్మణ్యం, నాగబాబు ఉన్నారు. శుక్రవారం మచిలీపట్నంలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. టిడిపి పార్టీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీలో కొనసాగుతున్నారు. 1995 నుంచి 2000 వరకు పిఎసిఎస్ అధ్యక్షుడిగా, 2000 నుంచి 2005 వరకు మచిలీపట్నం మున్సిపల్ ఛైర్మన్‌గా పనిచేశారు. 2017లో శాసనమండలికి జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. భౌతికకాయానికి టిడిపి అధినేత చంద్రబాబు నివాళులర్పించారు.

మిశ్రమ ఫలితాలు

- త్రిపుర, నాగాలాండ్‌ల్లో బిజెపి
- మేఘాలయలో హంగ్?

త్రిపుర

పార్టీల	గెలుచుకున్న స్థానాలు
బిజెపి	32
సిపిఎం	11
తిప్రా మోతా పార్ీ	13
కాంగ్రెస్	3
ఇండిగోనస్ పీపుల్స్ ఫ్రంట్	
ఆఫ్ త్రిపుర	1
మొత్తం	**60**

మేఘాలయ

పార్టీ	గెలుచుకున్న స్థానాలు
నేషనల్ పీపుల్స్ పార్టీ	26
పీపుల్స్ డెమొక్రటిక్ ఫ్రంట్	2
యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్	11
వాయిస్ ఆఫ్ ది పీపుల్ పార్టీ	4
కాంగ్రెస్	5
టిఎంసి	5
బిజెపి	2
హిల్ స్టేట్ పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ	2
స్వతంత్రులు	2
మొత్తం	59

నాగాలాండ్

పార్టీ	గెలుచుకున్న స్థానాలు
నేషనలిస్టు డెమొక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ	25
బిజెపి	12
జనతాదళ్ (యు)	1
లోక్‌జనశక్తి (రాంవిలాస్	2
నాగా పీపుల్స్ ఫ్రంట్	2
నేషనల్ పీపుల్స్ పార్ీ	5
నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ	7
రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అథేవాలే)	2
స్వతంత్రులు	4
మొత్తం	**60**

న్యూఢిల్లీ : మూడు ఈశాన్య రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మిశ్రమ ఫలితాలు వెలువడ్డాయి. త్రిపుర, నాగాలాండ్‌ల్లో బిజెపి కూటమి ఆధిక్యత సాధించగా, మేఘాలయలో హంగ్ ఏర్పడింది. కార్పొరేట్లు సమకూర్చిన డబ్బును అసాధారణమైన రీతిలో ఖర్చు చేసిన బిజెపి త్రిపురలో బొటాబొటీ మెజార్టీతో బయటపడింది. నాగాలాండ్‌లో అతి కష్టమ్మీద అధికారాన్ని నిలబెట్టుకుంది. మేఘాలయలో ఏ పార్టీకి సాధారణ మెజార్టీ లభించలేదు. దీంతో అక్కడ హంగ్ ఏర్పడింది. మొత్తం 60 స్థానాలు ఉన్న త్రిపురలో ప్రభుత్వ ఏర్పాటుకు 31సీట్లు అవసరం కాగా, బిజెపి స్వల్ప మెజార్టీతో బయటపడింది. గత సారి 44 సీట్లు సాధించిన బిజెపి- ఐపిటిఎఫ్ కూటమి ఈసారి 33 స్థానాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. గతంతో పోల్చితే త్రిపురలో బిజెపికి సీట్లు తగ్గడంతోబాటు ఓట్ల శాతం కూడా తగ్గింది. 2018లో ఆ పార్టీ 42.3 శాతం ఓట్లు సాధించగా ఈ సారి 39 శాతం ఓట్లతో సరిపెట్టుకుంది. సిపిఎం 11 సీట్లు, 24.5 శాతం ఓట్లు సాధించింది. తృణమూల్ కాంగ్రెస్ 28 స్థానాల్లో పోటీ చేసినా, ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. మొదటిసారిగా త్రిపుర ఎన్నికల్లో పోటీ చేసిన తిప్రా మిగతా 5లో

భారీగా డబ్బు కుమ్మరించి బొటాబొటీగా బయటపడ్డారు!

- త్రిపుర ఎన్నికలపై సిపిఎం పొలిట్‌బ్యూరో

న్యూఢిల్లీ : త్రిపురలో తుది ఫలితాలు ఇంకా వెలువడనప్పటికీ మొత్తం 60 స్థానాలున్న ఆ రాష్ట్ర అసెంబ్లీలో బిజెపి కూటమి స్వల్ప మెజారిటీ దిశగా పయనిస్తోందని సిపిఎం పేర్కొంది. త్రిపుర ఫలితాలపై పార్టీ పొలిట్‌బ్యూరో గురువారం వ్యాఖ్యానిస్తూ, 2018ఎన్నికల్లో 44 సీట్లు పొందిన బిజెపి కూటమి ఈసారి బొటాబొటీ మెజారిటీతో సరిపెట్టుకోవాల్సి వచ్చిందని పేర్కొంది. ఈ ఎన్నికల్లో బిజెపి అసాధారణ రీతిలో డబ్బు కుమ్మరించి, స్వల్ప మెజార్టీతో బయటపడింది. బిజెపిని తిరస్కరించి, వామపక్ష సంఘటన, ప్రతిపక్ష అభ్యర్థులకు ఓటు వేసిన ప్రజలను సిపిఎం అభినందించింది. గత ఐదేళ్లుగా ఎదురవుతున్న తీవ్రమైన అణచివేతను కూడా ఎదుర్కొని ధైర్యంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించడానికి ముందుకు వచ్చిన వేలాదిమంది సిపిఎం, వామపక్ష సంఘటన కార్యకర్తలకు పొలిట్‌బ్యూరో అభినందనలు తెలియజేసింది. బిజెపి ప్రభుత్వం అనుసరించిన క్రూర నిర్బంధం వల్ల కార్యకర్తలెవరూ దీర్ఘకాలంగా ప్రజలను కలుసుకోలేకపోయారని పేర్కొంది. ప్రజల ప్రయోజనాలను పరిరక్షించేందుకు మరింత నిబద్ధత, శక్తి సామర్థ్యాలతో సిపిఎం, వామపక్ష సంఘటన కృషి చేస్తాయని పొలిట్‌బ్యూరో పేర్కొంది.

ముఖ ఆధారిత గుర్తింపు నుంచి ఎవరికీ మినహాయింపు లేదు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ముఖ గుర్తింపు ఆధారిత హాజరు విధానం నుండి ఎవరికీ మినహాయింపు ఇవ్వలేదని, ముఖ్య కార్యదర్శి రేవు ముత్యాలరాజు తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేల వద్ద పనిచేస్తున్న ఒఎస్‌డిలు, పిఎస్‌లు, అదనపు పిఎస్‌లు, పిఎలకు ముఖ గుర్తింపు ఆధారిత హాజరు నుంచి మినహాయింపు ఇచ్చినట్లు వచ్చిన వార్తలు వాస్తవం కాదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విధానానికి లోబడి ఫిబ్రవరి 17న దీనిపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకూ ప్రతి ఒక్కరూ ముఖ గుర్తింపు హాజరు అమలు చేయాలని సూచించారు. దీనిలో ఎవరికీ మినహాయింపులు లేవని వివరించారు. ఈ యాప్‌లో టూర్ ఆన్‌డ్యూటీ అనే ఆప్షన్ కూడా ఉందని పేర్కొన్నారు. అధికారులు, సిబ్బంది దీని ఆధారంగా హాజరు వేయాలని సూచించారు. గతంలో వేలిముద్ర ద్వారా అటెండెన్స్ పద్ధతిని ప్రవేశపెట్టిన ప్రభుత్వం తరువాత ముఖ ఆధారిత గుర్తింపునకు సిద్ధమైంది. ఇంటర్నెట్ ఉండని ప్రాంతాల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. అయినా ప్రభుత్వం అమలు చేసింది. గత నెలలో ముఖ గుర్తింపు విధానం ద్వారా అటెండెన్స్ తీసుకోవాలని పేర్కొంది. వేలిముద్ర సమయంలో ఎక్కువమంది ట్యాంపర్ చేశారని, ముఖ గుర్తింపులో అది సాధ్యం కాదని పేర్కొంటూ ఈ పద్ధతిని అమల్లోకి తీసుకొచ్చారు. దీనిపైనా ఉద్యోగులు, సంఘాల నాయకులు అభ్యంతరాలు తెలిపారు. తర్జన భర్జన పడుతున్న సమయంలో ముఖ గుర్తింపు నుంచి ఉద్యోగులకు మినహాయింపు ఇచ్చినట్లు వార్తలు వచ్చాయి. దీంతో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రేవు ముత్యాలరావు గురువారం ప్రకటన విడుదల చేశారు. ఎవరికీ మినహాయింపు లేదని స్పష్టం చేశారు.

28నే విచారిస్తాం

అమరావతి కేసులపై 'సుప్రీం' పునరుద్ఘాటన



ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాజధాని అమరావతికి సంబంధించిన కేసులను ఈ నెల 28నే విచారణ జరుపుతామని సుప్రీం కోర్టు పునరుద్ఘాటించింది. విచారణ త్వరగా పూర్తి చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వం తరపున న్యాయవాదులు గురువారం చేసిన విజ్ఞప్తిని జస్టిస్ కెఎం జోసెఫ్, జస్టిస్ బివి నాగరత్న, జస్టిస్ అహ్సానుద్దీన్ అమానుల్లాలతో కూడిన ధర్మాసనం తోసిపుచ్చింది. ఇది వరకు పేర్కొన్నట్లు మార్చి 28నే విచారణ చేపడతామని తేల్చిచెప్పింది. 28వ తేదీ ఒక్కటే సరిపోదని, మార్చి 29, 30న కూడా విచారించాలని న్యాయవాదులు చేసిన విజ్ఞప్తిని తిరస్కరించింది. మార్చి 29, 30 తేదీలు బుధ, గురువారాలని.. నోటీసులు ఇచ్చిన కేసులను ఆ రోజుల్లో విచారణ జరపరాదని ధర్మాసనం తెలిపింది. దీనిపై సిజెఐ సర్క్యులర్ ఉందని గుర్తు చేసింది. ఆ రెండు రోజుల్లో విచారణ తమ చేతుల్లో లేదని, ఆ విషయంలో సిజెఐ మాత్రమే నిర్ణయం తీసుకుంటారని జస్టిస్ కెఎం జోసెఫ్ అన్నారు. దీంతో తమ విజ్ఞప్తిని సిజెఐ ముందు ప్రత్యేకంగా ప్రస్తావించేందుకు అనుమతివ్వాలని ఎపి ప్రభుత్వం తరపు న్యాయవాదులు కోరగా.. ధర్మాసనం అంగీకరించింది. అత్యవసరమని భావిస్తే సిజెఐ ధర్మాసనం ముందు ప్రస్తావించవచ్చని, దానికి తమకు అభ్యంతరం లేదని తెలిపింది. అమరావతి రాజధాని కేసు చాలా పెద్దదని, అన్ని అంశాలూ పరిశీలించి తీర్పు ఇవ్వాల్సి ఉంటుందని ఈ సందర్భంగా జస్టిస్ కెఎం జోసెఫ్ అన్నారు. అలా చేస్తేనే సార్థకత ఉంటుందని చెప్పారు. దీనిలో రాజ్యాంగపరమైన అంశాలు చాలా ఇమిడి ఉన్నాయన్నారు. అంతకుమించి ఈ కేసులో ఇంకేమీ వ్యాఖ్యానించలేనని చెప్పారు. ఈ కేసులో మధ్యంతర ఉత్తర్వులు ఉన్నాయా అని జస్టిస్ బివి నాగరత్న ప్రశ్నించగా అవునని న్యాయవాది తెలిపారు. అమరావతి కేసులను విచారణ జాబితాలో త్వరగా చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి గత సోమవారమే జస్టిస్ కెఎం జోసెఫ్, జస్టిస్ బివి నాగరత్నతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఎదుట ప్రస్తావించారు. స్పందించిన ధర్మాసనం మార్చి 28న విచారణ చేపడతామని స్పష్టం చేసింది. కేసులు త్వరగా విచారించాలంటూ రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాదులు మళ్లీ సుప్రీం కోర్టును కోరారు. తాజా పరిణామాల నేపథ్యంలో సోమవారం నాడు చీఫ్ జస్టిస్ ధర్మాసనం ముందు ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాదులు ప్రస్తావించే అవకాశం ఉందని సమాచారం.

సంయుక్త ప్రకటన లేదు

- ఉక్రెయిన్‌పై విభేదాలే కారణం
- పలు అంశాలపై ఏకాభిప్రాయం
- ముగిసిన జి20 విదేశాంగ మంత్రుల సమావేశం

లోపలి పేజీలో..

త్రిసభ్య కమిటీదే అధికారం

- సిఇసి, ఎన్నికల కమిషనర్ల నియామకంపై సుప్రీం
- కమిటీలో ప్రధాని, ప్రతిపక్ష నేత, సిజెఐ తప్పనిసరి
- ధర్మాసనం ఏకగ్రీవ తీర్పు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో


ప్రధాన ఎన్నికల కమిషనరు, ఎన్నికల కమిషనర్ల నియామకాలపై సుప్రీం కోర్టు చారిత్రాత్మక తీర్పు వెలువరించింది. ప్రధాన మంత్రి, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) సభ్యులుగా ఉన్న త్రిసభ్య కమిటీయే ఎన్నికల సంఘంలో నియామకాలను చేపట్టాలని స్పష్టం చేసింది. ఈ కమిటీ సిఫార్సుల మేరకు కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనరు (సిఇసి), ఎన్నికల కమిషనర్లను రాష్ట్రపతి నియమించాలని స్పష్టం చేసింది. ఈ మేరకు ఐదుగురు సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవంగా తీర్పు వెలువరించింది.

సిఇసి, ఎన్నికల కమిషనర్ల నియామకాల కోసం కొలీజియం వంటి వ్యవస్థను రూపొందించాలని కోరుతూ దాఖలైన పలు పిటిషన్లపై విచారణ చేపట్టిన న్యాయమూర్తులు జస్టిస్ కెఎం జోసెఫ్, జస్టిస్ అజయ్ రస్తోగి, జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ హృషికేష్ రాయ్, జస్టిస్ సిటి రవికుమార్‌తో కూడిన రాజ్యాంగ ధర్మాసనం గురువారం తీర్పు ఇచ్చింది. ఎన్నికల కమిషనర్ల నియామకాల్లో ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాన్ని రద్దు చేస్తున్నట్లు తెలిపింది. పార్లమెంట్ కొత్త చట్టం తీసుకొచ్చేంతవరకు త్రిసభ్య కమిటీ విధానమే అమల్లో ఉంటుందని స్పష్టం చేసింది. ఒకవేళ ప్రతిపక్ష నేత హోదా ఎవరికీ లభించనప్పుడు, ప్రతిపక్షంలో అతి పెద్ద పార్టీకి కమిటీలో ప్రాతినిధ్యం ఉండాలని సుప్రీం కోర్టు నిర్దేశించింది. అయితే, ఎన్నికల కమిషనర్ల తొలగింపు ప్రక్రియ, సిఇసిల తొలగింపు మాదిరే ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. ప్రజాస్వామ్యంలో ఎన్నికల నిర్వహణ పారదర్శకంగా ఉండాలని ధర్మాసనం ఈ సందర్భంగా నొక్కి చెప్పింది. పారదర్శకత లేకపోతే వినాశకర పరిణామాలకు దారితీస్తుందని అభిప్రాయపడింది. రాజ్యాంగ పరిధిలోనే ఇసి పని చేయాలని పేర్కొంది. ఎన్నికల కమిషన్ న్యాయబద్ధంగా వ్యవహరించాలని సూచించింది.

'మీడియాలోని ఒక సెక్షన్ తమ అమూల్యమైన పాత్రను మరచి, సిగ్గులేకుండా పక్షపాతంతో వ్యవహరిస్తున్నట్టు కనిపిస్తోంది' అని సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారం వ్యక్తం చేసింది. రాజ్యాంగ ధర్మాసనం తన తీర్పులో ఎన్నికల కమిషనర్ల స్వతంత్రత, ఎన్నికల్లో పెరుగుతున్న ధన బలం, నేరపూరిత రాజకీయాలు వంటి కొన్ని అంశాలపై వ్యాఖ్యానించింది. అధికారంలో ఉన్న పార్టీ అధికారాన్ని అంటిపెట్టుకుని మిగతా 5లో

గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌కు సర్వం సిద్ధం

- నేడు, రేపు విశాఖలో ప్రపంచ స్థాయి సదస్సు
- రూ.రెండు లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యం
- తరలి రానున్న దేశ, విదేశీ పారిశ్రామిక దిగ్గజాలు



గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ వేదిక

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

'అడ్వాంటేజ్ ఎపి' నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం విశాఖలో శుక్ర, శని వారాల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించతలపెట్టిన 'గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్'కు ఆంధ్రా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీ గ్రౌండ్ ముస్తాబైంది. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలిసారిగా నిర్వహిస్తున్న ఈ సదస్సు ద్వారా పెద్ద ఎత్తున పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చే అవకాశం ఉందని అధికారవర్గాలు భావిస్తున్నాయి. సుమారు రూ.రెండు లక్షల కోట్ల పెట్టుబడులపై ఈ సమ్మిట్‌లో ఎంఒయులు జరుగుతాయని చెబుతున్నారు. 12 నుంచి 15 రంగాల్లో ఒప్పందాలు జరిగే అవకాశం ఉందని సమాచారం. 25 దేశాల నుంచి సుమారు ఎనిమిది వేల మంది అతిథులు ఈ సదస్సుకు హాజరుకానున్నారు. దాదాపు 25 ప్రత్యేక విమానాలు విశాఖపట్నం వస్తాయని సమాచారం. శుక్రవారం ఉదయం 9.30 గంటలకు సిఎం వైఎస్. జగన్మోహన్‌రెడ్డి అధ్యక్షతన సమ్మిట్ ప్రారంభం కానుంది. అంతకు ముందే ఆయన ఎంజిఎం పార్కు హోటల్‌లో ప్రతినిధులను కలవనున్నారు. ప్రారంభ సభ అనంతరం ఎపి ప్రత్యేకతను తెలిపే ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తారు. ఐటి, పరిశ్రమలు, లాజిస్టిక్స్, రెన్యువబుల్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ అంశాలపై చర్చ, నెదర్లాండ్స్ దేశ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం ఉంటుంది. 4 గంటల నుంచి 5 గంటల వరకూ ఆటో, ఎలక్ట్రానిక్, ఎలక్ట్రానిక్స్, ఇంక్యుబేషన్ టాలెంట్, హెల్త్‌కేర్, ఫుడ్‌ప్రోసెసింగ్, మెడికల్ డివైసెస్‌లపై యుఎఇ ప్రతినిధులతో చర్చ ఉంటుంది. ఎంఒయులు కూడా ఈ సందర్భంగానే పూర్తికానున్నాయి. 4వ తేదీన ఉదయం 9.30 గంటల నుంచే సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఎంఒయులు పూర్తిస్థాయిలో జరగనున్నాయి. మరో పక్క సెమినార్లు కూడా వేర్వేరు హాల్స్‌లో నిర్వహించనున్నారు. టూరిజం, ఎడ్యుకేషన్, హయ్యర్ ఎడ్యుకేషన్, పెట్రోకెమికల్స్, స్కిల్ అండ్ డెవలప్‌మెంట్, టెక్స్‌టైల్స్, ఫార్మా, ఆస్ట్రేలియా ప్రతినిధులతో సమావేశాలు, ఎంఒయులు ఉంటాయి. ఐటి రంగంపై రెండు రోజులపాటు కీలక సమావేశాలు జరగనున్నాయి. సాయంత్రం 4 గంటలకు సమ్మిట్ పూర్తికానుంది. రాబోయే రెండేళ్లలో ఈ సమ్మిట్ ద్వారా ఐదు లక్షల మంది ఐటి, హెల్త్ కేర్, డిజిటల్ మార్కెటింగ్ నిపుణులు రాష్ట్రంలో అందుబాటులోకి రానున్నారని ప్రభుత్వం చెబుతోంది.

సులభతర విధానాలతో పారిశ్రామిక ప్రగతి : మంత్రి అమర్‌నాథ్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

ప్రభుత్వం అనుసరిస్తోన్న సులభతర విధానాల ఫలితంగానే రాష్ట్రంలో అనూహ్యమైన పారిశ్రామిక పురోగతి సాధ్యమైందని రాష్ట్ర మంత్రులు గుడివాడ అమర్‌నాథ్, బుగ్గన రాజేంద్రనాథ్, టిటిడి చైర్మన్ వైవి.సుబ్బారెడ్డి అన్నారు. సిఎం పిలుపు మేరకు దేశ, విదేశాల నుంచి పారిశ్రామికవేత్తలు అధిక సంఖ్యలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరుస్తున్నారని తెలిపారు. సాంకేతిక ప్రక్రియలు పూర్తయిన వెంటనే నూతన పారిశ్రామిక విధానాన్ని తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. ఎయు ఇంజినీరింగ్ గ్రౌండ్‌లో గురువారం మీడియా సమావేశంలో అమర్‌నాథ్ మాట్లాడుతూ సమ్మిట్‌లో రాష్ట్ర ప్రభుత్వ విధానాలపైనా, ఇప్పటి వరకు అమలు చేసిన కార్యక్రమాలపైనా సిఎం ప్రారంభోపన్యాసం చేస్తారని తెలిపారు. రాజేంద్రనాథ్ మాట్లాడుతూ అడ్వాంటేజ్ జోన్ పేరుతో ప్రత్యేక విధానాలు అమలు చేస్తూ ముందుకెళ్తున్నామని తెలిపారు. సమావేశంలో మంత్రి ఆదిమూలపు సురేష్, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల వలెవన్, నగర మేయర్ హరి వెంకట కుమారి పాల్గొన్నారు.

ఈ సమ్మిట్ ఎవరి కోసం?

- అంతర్జాతీయ మోసగాడు అదానీని ఎలా ఆహ్వానిస్తారు?
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

ప్రజాశక్తి - అద్దంకి (ఒంగోలు)

ఒకవైపు ఉద్యోగులకు వేధింపులు, మరోవైపున పెట్టుబడిదారులకు ప్రోత్సాహకాలు అందించేలా రాష్ట్ర ప్రభుత్వం విశాఖలో గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ నిర్వహిస్తోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శించారు. ప్రస్తుతం జరపాల్సింది ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల సమ్మిట్ అని తెలిపారు. ప్రకాశం జిల్లా అద్దంకి సుందరయ్య భవన్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడిన నాలుగేళ్ల తర్వాత గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ నిర్వహించడంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలో ఒక పరిశ్రమ కూడా రాలేదన్నారు. ప్రభుత్వాలు మాత్రం పెట్టుబడిదారులకు ప్రోత్సాహకాల పేరుతో వేలాది ఎకరాలను పంచిపెడుతున్నాయని విమర్శించారు. ఆ భూములను పెట్టుబడిదారులు బ్యాంకుల్లో కుదవపెట్టి ప్రజల సొమ్మును లూటీ చేస్తున్నారే తప్ప, రాష్ట్ర ప్రజలకు ఎలాంటి ప్రయోజనమూ చేకూర్చడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రూ. 250 కోట్లతో నిర్వహించే ఈ సమ్మిట్ రాజకీయ ప్రయోజనాలు, ఎన్నికలకు కావాల్సిన నిధులను సమకూర్చుకోవడం కోసం తప్ప పరిశ్రమల కోసం, ఉద్యోగ కల్పన కోసం కాదని విమర్శించారు. రెండు రోజుల పాటు నిర్వహించే ఈ సమ్మిట్ కేవలం నెల్లూరు నుంచి విశాఖ వరకు టూరిజం అభివృద్ధికి ఉన్న అవకాశాలను చర్చించడం కోసమే నిర్వహిస్తున్నట్లుగా ఉందన్నారు. టూరిజం పేరుతో ఈ పాటికే ఉన్న హోటళ్లు, పార్కులు, చెరువులను పెట్టుబడిదారులకు ధారాదత్తం చేయడానికి తప్ప మరే ప్రయోజనం లేదన్నారు. వేతనాలు సకాలంలో చెల్లించకుండా, ఉద్యోగ భద్రత కల్పించకుండా కక్ష సాధింపు చర్యలు చేపడుతుంటే అభివృద్ధి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. వివిధ రకాల యాప్‌ల పేరుతో ఉపాధ్యాయులను వేధిస్తూ విద్యాబోధనకు దూరం చేస్తుంటే నాణ్యమైన విద్య ఎలా సాధ్యమని ప్రశ్నించారు. ప్రైవేట్ స్కూళ్లలోని ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కరోనా సమయంలో కనీస సాయంగా రూ. పదివేలు ఇవ్వాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీలు పదేపదే శాసనమండలిలో ప్రస్తావించినా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. శాసనమండలి ఎన్నికల కోసం ఉన్నతాధికారులు, ఎమ్మెల్యేలు, ఎంపిలను ఉపయోగించుకుని విద్యాసంస్థలపై ఒత్తిళ్లు పెంచి ఓట్లు వేయించుకునే ప్రయత్నం చేయడం సిగ్గుచేటన్నారు. విశాఖపట్నం పోర్టుకు నష్టం చేకూర్చి అంతర్జాతీయ మోసగాడిగా గుర్తింపు తెచ్చుకున్న అదానీని ఈ సమ్మిట్‌కు ఎలా ఆహ్వానిస్తారని ప్రశ్నించారు. ఆహ్వానిస్తే ఏం చేస్తారని ఓ పాత్రికేయుడి ప్రశ్నకు బదులిస్తూ సిపిఎం అడ్డుకునే ప్రయత్నం చేస్తుందని పేర్కొన్నారు. సోలార్ ఒప్పందాలు, పంపుడ్ స్టోరేజ్ పేరుతో ఏజెన్సీ ప్రాంతంలో వందల ఎకరాలు తీసుకుంటూ ఇరిగేషన్‌కు ప్రమాదం అని తెలిసినా అదానీకి అప్పగించే ఒప్పందాలు చేసుకుంటున్నారని, విద్యుత్ రంగంలో ఇలాంటి ఒప్పందాలన్నీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం వచ్చేనాటికి రూ.450 ఉన్న గ్యాస్ ధర నేడు రూ.1150కు పెరిగిందని విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా జరిగే నిరసన కార్యక్రమాలను బలపరుస్తున్నామని అన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు రమాదేవి మాట్లాడుతూ.. మహిళలపై జరిగే అఘాయిత్యాలను, అక్రమాలను అడ్డుకోవాల్సిన పోలీస్ యంత్రాంగం.. న్యూస్ కవర్ చేయడానికి వెళ్లిన జర్నలిస్టులపై కేసులు పెడుతుందన్నారు. సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య పాల్గొన్నారు.



గ్లోబల్ అగ్రికల్చరల్ ఎకనామిక్ అవార్డుకు ఎంపికైన జయతీ ఘోష్

లోపలి పేజీలో..

కరగని నిధులు

- సామాజిక రంగంలో మరీ తక్కువ ఖర్చు
- విద్యుత్ శాఖలోనే భారీగా అదనపు వ్యయం

ప్రతాప్‌రెడ్డి హెడ్ క్వార్టర్స్ నుంచి కదలకూడదు

- విద్యాశాఖకు ఎన్నికల సంఘం ఆదేశాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కడప ఆర్‌జెడి, ఎస్‌సిఇఆర్‌టి డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డిని పాఠశాల విద్యాశాఖ ప్రధాన కార్యాలయం నుంచి ఎటూ వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని ఆ శాఖ ముఖ్యకార్యదర్శికి రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రతాప్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఫిబ్రవరి 23న రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనాకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఫిర్యాదుపై చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శికి ఫిబ్రవరి 24న ఆదేశాలు జారీ చేశామని శాసనమండలి పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ వి బాలసుబ్రమణ్యంకు మీనా లేఖ ద్వారా సమాధానం ఇచ్చారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనలు ప్రకారం ఐఎఎస్, ఐపిఎస్, ఇతర రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ అధికారుల జీవిత భాగస్వామి ఎన్నికల్లో అభ్యర్థులుగా పోటీ చేస్తున్నా, రాజకీయాల్లో చురుగ్గా వ్యవహరిస్తున్నా అటువంటి అధికారుల పర్యటనలు, సెలవులపై ఆంక్షలు ఉంటాయని తెలిపారు. అటువంటి వారిని రాజకీయాల్లో జోక్యం చేసుకోకుండా చూసుకోవాలని వివరించారు. ప్రతాప్‌రెడ్డి భార్య రాజకీయాల్లో చురుగ్గా ఉన్నారని, కాబట్టి ఈ నిబంధనలు ఆయనకు వర్తిస్తాయని తెలిపారు. ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జరగాలంటే ప్రతాప్‌రెడ్డి పాఠశాల విద్యాశాఖ ప్రధాన కార్యాలయాన్ని వదిలి వెళ్లకుండా చూడాలని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శిని ఆదేశించినట్లు తెలిపారు. ఏదైనా కారణాల వల్ల ప్రధాన కార్యాలయాన్ని వదిలిపెట్టాల్సి వస్తే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి రాతపూర్వక అనుమతి పొందాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనలు పాటించాలని పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శిని ఆదేశించినట్లు వివరించారు.

సంపాదకీయం

బండ బాదుడు

ఈశాన్య రాష్ట్రాల ఎన్నికలు ముగియగానే గ్యాస్ సిలిండర్ ధరలను భారీ ఎత్తున పెంచి సామాన్యుడిని కేంద్ర ప్రభుత్వం బండ బాదుడు బాదింది. ఏరు దాటక ముందు ఓడ మల్లయ్య ... దాటిన తరువాత బోడి మల్లయ్య అనే ఈ తరహా విన్యాసాలు నరేంద్ర మోడీ ప్రభుత్వానికి కొత్తేమి కాదు. ఎన్నికలకు ముందు పెట్రో ఉత్పత్తుల ధరలను స్థిరంగా ఉంచి, ఆ తరువాత భారీగా పెంచడం గతంలోనూ చూశాం. వరుసగా జరిగిన వివిధ రాష్ట్రాల ఎన్నికల పుణ్యమా కొన్ని నెలలుగా స్థిరంగా ఉన్న గ్యాస్ సిలిండర్ ధరలను కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ఒక్కసారి పెంచేసింది. అదికూడా ఐదు, పది రూపాయలు కాదు. వంటగ్యాస్ సిలిండర్‌పై 50 రూపాయల మోత మోగించింది. వాణిజ్య అవసరాలకు ఉపయోగించే సిలిండర్‌పై ఏకంగా రూ.350.50లు పెంచింది. ఫలితంగా రోడ్డు పక్కన విక్రయించే టీ నుండి అన్ని రకాల తినుబండారాల ధరలు పెరిగి సామాన్యులు సమిధలు కానున్నారు. పెరిగిన ధరల వివరాలు ప్రజలకు తెలిసే లోపే యుద్ధప్రాతిపాదికన వాటిని అమలులోకి తీసుకురావడం కేంద్ర ప్రభుత్వ దుర్మార్గ వైఖరికి నిదర్శనం. సామాన్యుడిపై పెనుభారం మోపిన మోడీ సర్కారు అదే సమయంలో విమానాలకు వాడే ఇంధనం ధరలను గణనీయంగా తగ్గించింది. ఈ చర్యవల్ల ఎవరికి లాభమో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

మోడీ ప్రభుత్వం మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు రాష్ట్రంలో వంటగ్యాస్ ధర 414 రూపాయలే! ఇప్పుడు 1, 125 రూపాయల నుండి 1,150 రూపాయల వరకు వివిధ ప్రాంతాల్లో చెల్లించాల్సిన పరిస్థితి. దేశీయ కరెన్సీ విలువను పరిగణలోకి తీసుకుంటే గ్యాస్ ధర మనదేశంలోనే అత్యధికం. గతంలో రాయితీని మినహాయించి మిగిలిన మొత్తాన్ని మాత్రమే ప్రజల నుండి వసూలు చేసేవారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం క్రమేణా ఈ పద్ధతిని మార్చివేసింది. రాయితీ మొత్తాన్ని వినియోగదారుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా వేస్తామని చెబుతూ సిలిండర్ మొత్తం ధరను వసూలు చేసే పద్ధతిని ప్రారంభించింది. క్రమేణా ఆ రాయితీ మొత్తాన్ని నామమాత్రానికి తగ్గించివేసింది. 2015లో సిలిండర్‌పై 168 రూపాయల రాయితీరాగా, 2018లో గరిష్టంగా 221 రూపాయిల రాయితీ ప్రజలకు లభించింది. ప్రస్తుతం 10 నుండి 16 రూపాయిల రాయితీ మాత్రమే వస్తుండగా, అది కూడా ఖాతాల్లో జమ కావడం లేదు. అంటే, ఒక పథకం ప్రకారం రాయితీకి కేంద్ర ప్రభుత్వం సున్నా చుట్టి, మొత్తం భారాన్ని ప్రజల మీద మోపింది. ఫలితంగా ఉజ్వల యోజన పథకం కింద సబ్సిడీ సిలిండర్లు తీసుకున్న వారు అనివార్యంగా గ్యాస్ వినియోగానికి దూరంగా మారాల్సిన పరిస్థితి ఏర్పడింది. కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారమే గత ఏడాది కాలంలో 10 శాతం మంది ఉజ్వల యోజన పథకం లబ్ధిదారులు ఒక్క గ్యాస్ సిలిండర్‌ను కూడా తీసుకోలేదు. 56.5 శాతం మంది నాలుగు, అంతకన్నా తక్కువ సిలిండర్లతో సర్దుకున్నారంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. పేద ప్రజలు గ్యాస్‌కు ప్రత్యామ్నాయం వెతుక్కోవాల్సిన స్థితి ఏర్పడుతోంది. ఇది వారి ఆరోగ్యాన్ని దెబ్బతీయడంతో పాటు, పర్యావరణానికి హానిగా మారుతోంది.

నిజానికి కొంత కాలంగా ప్రజల ఆర్థిక పరిస్థితులు దుర్భరంగా మారుతున్నాయి. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు తగ్గట్టుగా నిజవేతనాలు పెరగడం లేదు. మరోవైపు ఉన్న అరకొర ఉపాధి కూడా ప్రశ్నార్థకంగా మారుతోంది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమి తాజాగా విడుదల చేసిన గణాంకాల ప్రకారం నిరుద్యోగ రేటు గణనీయంగా పెరుగుతోంది. జనవరిలో 7.14శాతంగా ఉన్న నిరుద్యోగ రేటు ఫిబ్రవరిలో 7.45 శాతానికి చేరింది. పట్టణాలతో పాటు, గ్రామాల్లో కూడా పనులు లేక ఈసురోమంటున్న వారి సంఖ్య పెరుగుతోంది. దీంతో ప్రజల కొనుగోలు శక్తి రోజరోజుకి తగ్గుతోంది. ఈ పరిస్థితుల్లో ప్రజలకు అండగా ఉండాల్సిన కేంద్ర ప్రభుత్వం దానికి భిన్నంగా వ్యవహరిస్తూ భారాలు మోపుతోంది. ఇప్పటికే ఉపాధి హామీ నిధుల్లో భారీగా కోత పెడుతున్నట్లు బడ్జెట్ ప్రతిపాదనల్లో పేర్కొంది. ఆహార సబ్సిడీతో సహా వివిధ సంక్షేమ పథకాలకు నిధులను తగ్గించింది. పులిమీద పుట్రలా ఇప్పుడు గ్యాస్ ధర పెంపు! ఈ భారాన్ని మోసే స్థితిలో ప్రజలు ఎంత మాత్రం లేరు. పెంచిన ధరలను కేంద్ర ప్రభుత్వం తక్షణం ఉపసంహరించుకోవాలి. లేని పక్షంలో ప్రజాగ్రహాన్ని ఎదుర్కోక తప్పదు.

మహనీయుల మాట



**పుస్తకాలు నా మనస్సుకూ, హృదయానికీ
రెక్కలనిచ్చాయి.
నేను బురద నుంచి బయటపడటానికి
ఎంతో తోడ్పడ్డాయి
పుస్తకాలు చదవకపోతే
నా చుట్టూవున్న మౌఢ్యంలోనూ, నీచంలోనూ
మునిగిపోయి వుండేవాడ్ని
విశాలమైన ప్రపంచ దృశ్యాలను
పుస్తకాలు నా ముందు పరిచాయి**

-మాక్సిం గోర్కీ

సందర్భం

ప్రశ్నించే గొంతుక పిడిఎఫ్





కెఎస్ లక్ష్మణరావు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2007లో శాసన మండలి పునరుద్ధరించిన తరువాత టీచర్స్, గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గాల నుండి గెలుపొందిన ఏడుగురు శాసనమండలి సభ్యులు చుక్కా రామయ్య, ప్రొఫెసర్ కె నాగేశ్వర్, డి రామిరెడ్డి, వి బాలసుబ్రమణ్యం, ఎంవిఎస్ శర్మ, కెఎస్ లక్ష్మణరావు, కె జార్జివిక్టర్‌లు ప్రొగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్)గా ఏర్పడ్డారు. ఆ తరువాత వై శ్రీనివాసులురెడ్డి, డాక్టర్ గేయానంద్, బొడ్డు నాగేశ్వరరావు, రాము సూర్యారావు, ఐ వెంకటేశ్వరరావు, షేక్ సాబ్జిలు కూడా శాసనమండలిలో పిడిఎఫ్ సభ్యులుగా పనిచేశారు. ప్రస్తుతం పనిచేస్తున్నారు. గత 15 ఏళ్లలో పిడిఎఫ్ రాజ్యాంగ విలువలకు కట్టుబడి, ప్రస్తుత కార్పొరేట్ రాజకీయాల్లో నిజాయితీగా ఉంటూ, ప్రజల సమస్యలను ముఖ్యంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులు, రైతులు, కౌలు రైతులు, మహిళలు తదితరుల సమస్యలను శాసనమండలిలో వినిపించడమేకాక, శాసన మండలి వెలుపల జరిగే ఆందోళనలకు మద్దతునిస్తూ, అవసరమైనప్పుడు ప్రాతినిధ్యాలు చేస్తున్నారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ప్రశ్నించే గొంతుకలుగా ఉంటూ, ఏ పార్టీ అధికారంలో ఉన్నా గళమెత్తుతున్నారు. ఈ నేపథ్యంలో 2023 మార్చి 13న ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న 5 శాసనమండలి ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గాల నుండి పోటీ చేస్తున్న ఉత్తరాంధ్ర నుండి డాక్టర్ కె రమాప్రభ, తూర్పు రాయలసీమ నుండి పి. బాబురెడ్డి, ఎం వెంకటేశ్వరరెడ్డి, పశ్చిమ రాయలసీమ నుండి పిడిఎఫ్ బలపరుస్తున్న కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగారాజులను గెలిపించుకోవలసిన అవసరమున్నది.

విద్యారంగం అస్తవ్యస్తం

గత నాలుగేళ్లుగా ప్రభుత్వం విద్యారంగంలో ప్రవేశపెట్టిన మార్పులు, సంస్కరణల వల్ల ప్రభుత్వ పాఠశాలలు, ఉన్నత విద్యాసంస్థలు నష్టపోయాయి. ముఖ్యంగా 3,4,5 తరగతులను ప్రాథమిక పాఠశాలలనుండి ఉన్నత పాఠశాలలకు తరలించడం వల్ల పిల్లలు ఇంటి బడికి దూరమయ్యే పరిస్థితి ఏర్పడింది. మొత్తం ప్రాథమిక పాఠశాల వ్యవస్థ క్షీణించిపోయే ప్రమాదం ఏర్పడింది. పిడిఎఫ్ ఎమ్మెల్సీలు శ్రీకాకుళం జిల్లా పలాస నుండి అనంతపురం జిల్లా పెనుగొండ వరకు నిర్వహించిన 'బడికోసం బస్సుయాత్ర'లో తల్లుల ఆక్రోశం, ఆవేదన వెల్లడైంది. పాఠశాల విద్యలో బదిలీలు, ప్రమోషన్లు వంటివి ఒక పద్ధతి లేకుండా ప్రహసనంగా తయారయ్యాయి. కేంద్ర ప్రభుత్వ జాతీయ విద్యావిధానం-2020ని అనేక రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేకిస్తుండగా, మన రాష్ట్ర ప్రభుత్వం అత్యుత్సాహం చూపుతున్నది. ఎయిడెడ్ పాఠశాలలను, కళాశాలలను రద్దుచేసింది. ఎస్‌ఎఫ్ఐ తదితర విద్యార్థి సంఘాలు చేసిన ఉద్యమాల వల్ల కొన్ని ఎయిడెడ్ సంస్థలు కొనసాగుతున్నాయి. వేలాది ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ఇంతవరకూ ఒక డిఎస్‌సి కూడా ప్రకటించలేదు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో 5వేలకు పైగా పోస్టులు ఖాళీగా ఉండగా, ఇంతవరకు ఒక పోస్టునూ భర్తీ చేయడానికి నోటిఫికేషన్ ఇవ్వలేదు. ప్రైవేటు రంగంలో పనిచేస్తున్న దాదాపు 1,20,000 మంది ఉపాధ్యాయులకు ఎటువంటి భద్రతా, వేతన రక్షణా లేదు.

కస్తూరిబా విద్యాలయాల్లో ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేలు ఇస్తామని జీవోలు ఇచ్చి, ఇప్పుడు కంటితుడుపుగా వేతనం పెంచారు. కాంట్రాక్టు ఉద్యోగులను, ఉపాధ్యాయులను, అధ్యాపకులను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ నెరవేరలేదు. ముఖ్యంగా కాంట్రాక్టు అధ్యాపకులకు, 2008 డిఎస్‌సిలో ఎంపికై ఇటీవల ఎంటిఎస్‌లో నియమించబడిన అభ్యర్థులకు 10 రోజుల తేడాతో 12 నెలల జీతంతో పాటు రెగ్యులరైజేషన్ చేయాలి. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో, ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో, గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో, వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న సిఆర్‌టిలను రెగ్యులర్ చేయడమే కాక, పనిచేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీ, పార్ట్-టైం ఉపాధ్యాయులకు ఇంతవరకు వేతన పెంపుదలలో న్యాయం జరగలేదు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు అనేక సమస్యలు యథాతథంగా ఉన్నాయి. సమగ్ర శిక్షలో పనిచేస్తున్న వేలాది మందికి అనేక సంవత్సరాలుగా వేతన పెంపుదల జరగలేదు.

వేతన జీవుల ఆర్థిక వెతలు

రాష్ట్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు తీవ్రంగా నష్టపోయారు. 11వ పి.ఆర్.సి వల్ల ఎటువంటి ఉపయోగమూ జరగలేదు. 2018 జూలైనుండి డి.ఏలు ఇవ్వలేదు. ఉద్యోగ విరమణ ప్రయోజనాలు చెల్లించడం లేదు. రాష్ట్రంలో ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు పి.ఎఫ్, ఎ.పి.జి.ఎల్.ఐ వంటివి దాదాపు 3 వేల కోట్ల రూపాయలు చెల్లించవలసిన పరిస్థితి ఉంది. 2022 ఫిబ్రవరి 3న బి.ఆర్.టి.ఎస్ రోడ్డులో వేలాదిమందితో ఉద్యమం జరిగిన తరువాత ఉద్యోగులు, ఉపాధ్యాయులపై వేధింపులు పెరిగాయి. ముఖ్యంగా విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులను భయ, భ్రాంతులకు గురిచేస్తున్నారు. 1వ తేదీనే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేయవలసిన పరిస్థితి ఏర్పడింది.

రద్దుకాని సిపిఎస్

అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సి.పి.ఎస్ రద్దు చేస్తానని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నాటి పాదయాత్రలో స్పష్టంగా ప్రకటించారు. ఇప్పుడు దేశంలో రాజస్తాన్, చత్తీస్‌గఢ్, జార్ఖండ్, పంజాబ్ వంటి రాష్ట్రాలు సిపిఎస్‌ను రద్దుచేసి ఒపిఎస్‌ను పునరుద్ధరించాయి. తమిళనాడూ అదే మార్గంలో ఉంది. కానీ మన రాష్ట్రంలో సిపిఎస్ రద్దుకోసం జరుగుతున్న ఉద్యమాలను పట్టించుకోకుండా సిపిఎస్ స్థానంలో జిపిఎస్ విధానం ప్రవేశపెడతామని ప్రకటనలిస్తున్నారు. ఇది ఎంతమాత్రమూ సమ్మతం కాదు. సిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్‌ను పునరుద్ధరించాల్సిందే.

అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సి.పి.ఎస్ రద్దు చేస్తానని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నాటి పాదయాత్రలో స్పష్టంగా ప్రకటించారు. ఇప్పుడు దేశంలో రాజస్తాన్, చత్తీస్‌గఢ్, జార్ఖండ్, పంజాబ్ వంటి రాష్ట్రాలు సిపిఎస్‌ను రద్దుచేసి ఒపిఎస్‌ను పునరుద్ధరించాయి. తమిళనాడూ అదే మార్గంలో ఉంది. కానీ మన రాష్ట్రంలో సిపిఎస్ రద్దుకోసం జరుగుతున్న ఉద్యమాలను పట్టించుకోకుండా సిపిఎస్ స్థానంలో జిపిఎస్ విధానం ప్రవేశపెడతామని ప్రకటనలిస్తున్నారు. ఇది ఎంతమాత్రమూ సమ్మతం కాదు. సిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్‌ను పునరుద్ధరించాల్సిందే.

జాడలేని జాబ్ క్యాలెండర్

అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడు జాబ్ క్యాలెండర్ ప్రకటించి నిరుద్యోగులకు న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఇంతవరకు ఒకసారి 10వేల పోస్టులతో మాత్రమే జాబ్ క్యాలెండర్ ప్రకటించారు. అవి కూడా ఎక్కువగా మెడికల్ అండ్ హెల్త్ పోస్టులు మాత్రమే. లక్షలాది మంది నిరుద్యోగులు తీవ్ర నిరాశలో ఉన్నారు. రాష్ట్రంలో సుమారు 2 లక్షలపైగా పోస్టులు వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్నాయి. ముఖ్యంగా గ్రూప్ 1,2,3,4 కేటగిరీల పోస్టులు పెద్దసంఖ్యలో ఖాళీగా ఉన్నాయి. 25 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే ఒక డిఎస్‌సి కూడా ప్రకటించలేదు. పోలీస్ ఉద్యోగాల ఖాళీల్లో 20శాతం మాత్రమే ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పనితీరును మెరుగు పరచి, ఉద్యోగాలకు వయోపరిమితిని కూడా పెంచాలి.

కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు

రాష్ట్రంలో వేలాదిమంది కాంట్రాక్ట్ ఉద్యోగులు, లక్షలాది మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, స్కీమ్ వర్కర్లు పని చేస్తున్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని హామీలిచ్చినప్పటికీ అమలు జరగలేదు. మంత్రివర్గ ఉపసంఘం సమావేశం జరగలేదు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, వేతనాల పెంపుదల క్రమపద్ధతిలో జరగడం లేదు. అంగన్వాడీలు, ఆశాలు పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తున్నప్పటికీ డిమాండ్లు నెరవేరలేదు. పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఈ ఉద్యమాలన్నింటికీ అండదండలుగా ఉంటున్నారు.

ప్రత్యేక హోదా, విభజన హామీలు

2014లో రాష్ట్రం విడిపోయినప్పుడు ప్రత్యేక హోదా ఇస్తామని, విభజన చట్టహామీలను అమలు చేస్తామని కేంద్రం హామీ యిచ్చింది. గత 9 ఏళ్లుగా నరేంద్రమోడీ ప్రభుత్వం 5 కోట్ల ఆంధ్రులను మోసం చేసింది. అధికార, ప్రతిపక్ష పార్టీలు కేంద్రంపై ఒత్తిడి తేవడంలో వైఫల్యం చెందాయి. ప్రత్యేక హోదా ఇవ్వలేదు. విభజన చట్టంలోని పోలవరం నిర్మాణం, రాజధానికి నిధులు, కడపలో ఉక్కు కర్మాగారం, రామాయపట్నం ఓడరేవు, విశాఖలో రైల్వేజోన్, జాతీయ విద్యాసంస్థల నిర్మాణం, 7 వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజ్ తదితర అంశాల్లో ఏదీ అమలు జరగలేదు. అంతేకాక విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరించడం, కృష్ణపట్నం-గంగవరం ఓడరేవులను అదానీకి అప్పగించడం తదితర చర్యలను చేపట్టారు. వీటికి సంబంధించిన అన్ని అంశాల్లో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు స్పష్టమైన వైఖరి కలిగి ఉన్నారు. ప్రైవేటీకరణ విధానాలను వ్యతిరేకించడమే కాకుండా, విభజన హామీలు అమలు కోసం జరిగే ఉద్యమాలన్నింటికీ మద్దతు ప్రకటించటమే కాక, ప్రత్యక్షంగా పాల్గొంటున్నారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ అభివృద్ధి పట్ల స్పష్టమైన వైఖరి కలిగి ఉన్నారు.

సామాజిక తరగతులు

సామాజిక తరగతులైన ఎస్‌సి.,ఎస్‌టి., బిసి., మైనారిటీల అభివృద్ధి గురించి శాసనమండలిలో ప్రస్తావించడమే కాకుండా అనేకమార్లు ప్రాతినిధ్యం చేశారు. చేస్తూనే ఉన్నారు. పోటీ పరీక్షల ఉచిత శిక్షణకు ప్రభుత్వ స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేయాలి. ఎస్‌సి.,ఎస్‌టి సబ్‌ప్లాన్‌ను స్పష్టంగా అమలు చేయాలి. జ్యోతిరావ్‌పూలే పేరుతో బిసి స్టడీసర్కిల్స్ ఏర్పాటుచేయాలి. మహిళా హక్కులను పరిరక్షించాలి. స్థానిక సంస్థలను బలోపేతం చేయాలి.

రాష్ట్రంలో నిరసన ఉద్యమాలు - ప్రభుత్వం

భారత రాజ్యాంగంలో 19వ నిబంధన... సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కుతో పాటు భావ ప్రకటనా స్వేచ్ఛను, నిరసన హక్కులను కల్పించింది. కానీ రాష్ట్రంలో నిరసనలకు అవకాశం ఇవ్వడం లేదు. ప్రజా ఉద్యమాలను అణిచివేస్తూ అక్రమ అరెస్టులు చేస్తున్నారు. జి.వో. నెం.1 ద్వారా ప్రజాస్వామ్యయుతంగా జరిగే ఉద్యమాలను కూడా జరగనివ్వబోమని ప్రభుత్వం చెబుతున్నది. వివిధ డిమాండ్లపై శాంతియుతంగా నిరసన తెలపడానికి ప్రజాస్వామ్యంలో వ్యక్తులకు, సంస్థలకు, సంఘాలకు రాజ్యాంగ పరమైన హక్కులు ఉన్నాయి. వాటిని కాపాడు కోవలసిన బాధ్యత అందరిపై ఉన్నది. రైతులు, కూలీలు, కార్మికులు, అసంఘటితరంగ కార్మికులు చేసే ఉద్యమాలను, హక్కులను కాపాడుకోవాలి.

పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించండి

2023 మార్చి 13న జరగబోతున్న 5 టీచర్స్, గ్రాడ్యుయేట్స్ శాసనమండలి ఎన్నికల్లో అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. అధికార పార్టీ ఓటర్ల నమోదు ప్రక్రియ నుండే అక్రమాలకు తెరలేపింది. అనర్హులను ఓటర్లుగా చేర్చింది. అధికారులను ఇష్టానుసారం బదిలీ చేసి, అనుకూలరను నియమించుకున్నది. దౌర్జన్యాలు, ప్రలోభాలతో గెలవాలని చూస్తున్నది. అధికార పార్టీ ఆగడాలకు చెక్‌పెట్టే విధంగా ఓటర్లు పిడిఎఫ్ అభ్యర్థులకు మద్దతు తెలపాలి. ఈ ఎన్నికల్లో పిడిఎఫ్ పనితీరును, నిబద్ధతను గుర్తించి ఓటర్లు తమ మొదటి ప్రాధాన్యతా ఓటును పిడిఎఫ్ అభ్యర్థులు, బలపరచిన అభ్యర్థులకు వేసి గెలిపించాలని పిడిఎఫ్ తరపున వినయపూర్వకంగా కోరుతున్నాము.

(వ్యాస రచయిత శాసనమండలి సభ్యులు)

విశ్లేషణ

యువతులకు జీవించే హక్కు లేదా.?



చట్టాల గురించి కనీస అవగాహన కలిగి ఉండడం దేశంలో ప్రతి పౌరుడి ప్రాథమిక కర్తవ్యం. మహిళలపై దాడులు, లైంగిక హింస, వేధింపులు భౌతికంగా నిర్మూలించడం లాంటి అఘాయిత్యాలను నిరోధించడానికి ఇండియన్ పీనల్ కోడ్ సహా ఎన్నో చట్టాలున్నాయి కానీ అనునిత్యం దేశంలో ఎక్కడో ఒక చోట వారి మాన ప్రాణాలను నిలువరించలేక పోతున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఇటువంటి దారుణాలు ఈ వారంలో వెలుగుచూశాయి. చట్టాలు ఎంత పటిష్టంగా ఉన్నా ఉన్మాదం వంద రెట్లు అధికంగా ఉంది. గృహహింస నిరోధక చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టం, సతీసహగమన చట్టం, పోక్సో యాక్ట్, నిర్భయ చట్టం, దిశా, అశ్లీలత వ్యతిరేక చట్టాలు ఎన్ని వచ్చినా అమ్మాయిలపై అఘాయిత్యాలను, ప్రేమోన్మాదుల దాడులను, యాసిడ్, లైంగిక దాడులను నివారించలేక పోయాయి. ఇప్పటికైనా లోపం ఎక్కడుందో గ్రహిస్తే మంచిది. రోజు రోజుకు పేట్రేగి పోతున్న అశ్లీల సినిమాలు సాహిత్యం, ప్రకటనలు, కట్టడి చేయలేని ప్రభుత్వాలు అనవసర విషయాల పట్ల శ్రద్ధ చూపించడం, కేవలం ప్రచార ఆర్భాటాలతో కాలం వెళ్లబుచ్చుతున్నాయి తప్ప చేసిందేమీ లేదు. దిశ చట్టం అమల్లోకి వచ్చిన రెండేళ్లలోపే దాదాపు ఇరవై మంది ఇంజనీరింగ్ చదివే అమ్మాయిలు దారుణ హత్యాచారాలకు గురయ్యారు. వార్తల కందని, నిరక్షరాస్యులైన అబలలు ఎందరో ?

మహిళలపై హింసకు పరిష్కారాలెక్కడ ?

అనేక చట్టాలు ఉన్నప్పటికీ మహిళలపై హింస కొనసాగుతూనే ఉంది .'నాకు దక్కనిది మరెవ్వరికి దక్కడానికి వీల్లేదు' అనే ధోరణి ఇప్పుడు యువతలో బాగా పెరిగిపోతోంది. అదో హీరోయిజంలా పరిగణిస్తున్నారు. శ్రద్ధగా చదువుకొని.. లైఫ్‌లో సెటిల్ అవ్వాల్సిన వయస్సులో చెడు ధోరణిలో పయనిస్తోంది. తాము ఏం చేసినా పెద్దగా శిక్షపడేదేమీ ఉండదన్న ఆలోచనలో ఉన్నట్లుగా అర్థమవుతోంది. ప్రేమ పేరిట అమ్మాయిలపై నిత్యం దాడులకు పాల్పడుతూనే ఉన్నారు. ఇటువంటి వారి పట్ల సంఘటనలు జరిగినప్పుడే సీరియస్‌గా పరిగణిస్తోంది ప్రభుత్వం. ఏదో కొద్ది రోజులు హడావిడి చేసి వదిలేస్తుండడంతో యువతలో ఆ పెడధోరణి నానాటికీ పెరుగుతోంది. తాజాగా ప్రేమోన్మాదానికి మరో యువతి బలైంది. పరువు, ప్రతీకారం అంటూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని కొందరు హత్యలకు పాల్పడుతున్నారు. మన దేశం సామాజికంగా ఇంకా వెనుకబడే వుంది. పరువు హత్యలతో కుటుంబాల్లో విషాదం తప్ప సాధించేదేమీ లేదు. సమాజంలో ఉన్మాదం పెరిగిపోవటానికి ప్రభుత్వాల బాధ్యత కూడా వుంది. సంక్షేమ పథకాల భారాన్ని మద్యం అమ్మకాల ద్వారా పూడ్చుకోవాలని చూస్తుంటే విచ్చలవిడితనం, నేరప్రవృత్తి పెరుగుతుంది. మానవత్వం మరిచి క్రూరంగా ప్రవర్తించే వారిపై కఠినంగా వ్యవహరించాలి. ప్రసార మాధ్యమాలు బ్రేకింగ్ న్యూస్, షాకింగ్ న్యూస్ అంటూ హింసాత్మక ఘటనలు పదే పదే చూపుతుంటే యువతపై దాని ప్రభావం పడుతుంది. టీవీ చానళ్లు స్వీయ నియంత్రణ పాటిస్తే సమాజానికి మేలు చేసినట్టే. పోలీసులు నిందితుల్ని శిక్షించడంలో విఫలమవుతున్నారు. కొన్ని రాజకీయ ప్రాధాన్యం ఏర్పడే కేసుల్లో మాత్రమే సీఎం పరిహారం ప్రకటిస్తున్నారు. దాంతో మొత్తం వ్యవహారం సద్దుమణుగుతోంది. ప్రభుత్వం తరపున ఇదే నిర్లక్ష్య ధోరణి కనిపిస్తే భవిష్యత్తులో హింస పెరిగే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం సీరియస్‌గా తీసుకొని స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఉపాధి లేకుండా యువతను నిర్వీర్యం చేసిన ఘనత మన పాలకులది. ఇంజినీరింగ్ విద్యను అభ్యసించిన వారిలో తొంభై శాతం మందికి ఉద్యోగాలు లేవు, ప్రయివేటు రంగంలో పనిచేసే వారికి అరవై శాతం మందికి జీతాలు లేవు.

-డాక్టర్. ముచ్చుకోట సురేష్ బాబు,
9989988912

జనవాక్యం

గ్యాస్ ధర పెంపు దారుణం

మూడు రాష్ట్రాల ఎన్నికలు ముగిసిన వెంటనే గృహ అవసరాల కోసం వాడే గ్యాస్ సిలెండర్‌పై రూ.50లు, వాణిజ్య సిలెండర్‌పై రూ.350లు పెంచడం దారుణం.గతంలోనూ ఆయా రాష్ట్రాల ఎన్నికలు ముగిసిన వెంటనే పెట్రోలియం ఉత్పత్తులు, గ్యాస్ ధరలు పెంచడం రివాజుగా మారింది. వాణిజ్య సిలెండర్‌నూ భారీగా పెంచడం వల్ల హోటళ్లలో ధరలు పెరుగుతాయి. 2014లో రూ.414లు ఉన్న గ్యాస్ ధర ఏడేళ్లలో రూ.1160లకు పెంచడం సామాన్యులకు శిరోభారంగా మారింది. పెంచిన ధరలను ఉపసంహరించు కోవాలి.

-షేక్ షబ్బీర్, కనిగిరి

పెరుగుతున్న రైతుల ఆత్మహత్యలు

రాష్ట్రంలో గత నాలుగేళ్లుగా విస్తారంగా వర్షాలు కురిసిన మాట యదార్థం.ఒక్క మన రాష్ట్రంలోనే కాదు, వర్షాలు దేశమంతా సమృద్ధిగా కురిశాయి. అయినా రాష్ట్రంలో రైతుల రుణ భారం పెరిగింది.రైతుల ఆత్మహత్యలు గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగిపోయాయి. గిట్టుబాటు ధరలు లేక రైతులు భూములు బీడు పెడుతున్నారు.పండించిన ధాన్యం కొనే నాథుడు లేక కల్లాల్లోనే ఉండిపోయింది. ఉల్లి రైతులకు కన్నీరు మిగిలింది. పత్తి,మిర్చి వంటి పంటలు అధిక వర్షాలకు పూర్తిగా దెబ్బతిని దిగుబడులు గణనీయంగా తగ్గిపోయాయి. సాగునీటి వనరుల సరైన నిర్వహణ లేక శిథిలావస్థకు చేరుకున్నాయి.రాయలసీమ రైతుల పరిస్థితి మరింత దయనీయంగా ఉంది.

-జి.రామకృష్ణ,
ముస్తాబాద, కృష్ణా జిల్లా.

ఐటీ రంగంలో లే ఆఫ్స్

ట్విట్టర్, ఆపిల్, మెటా, అమెజాన్ వంటి ఐటీ దిగ్గజాలు ఉద్యోగులను తొలగించడం మొదలుపెట్టాయి. ఒక్క అక్టోబర్ నెలలోనే సిలికాన్ వ్యాలీలో 45 వేల మంది ఉద్యోగులను తొలగించారు. మైక్రోసాఫ్ట్ సంస్థ 10,000 మంది ఉద్యోగులను తొలగించింది. ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా తొలగింపునకు గురైన ఉద్యోగుల సంఖ్య 1.5 లక్షల మార్కును దాటి రెండు లక్షల దిశగా వెళ్తోంది. ఐటి కంపెనీల్లో పెద్ద సంఖ్యలో ఉద్యోగులను తొలగించడం ఎందుకు జరుగుతోంది? సంస్థలు చెప్తున్న' కాస్ట్ కటింగ్' కారణాలు నిజమేనా? అదుపు లేకుండా ధరలు ఎందుకు పెరుగుతున్నాయి? నియంత్రణ లేని ద్రవ్యోల్బణం...ఆర్థిక మాంద్యానికి దారితీస్తుందా? విదేశాల్లో జరిగే లే ఆఫ్స్ మన దేశంపై ప్రభావాన్ని చూపుతాయా?....అనేది పరిశీలిద్దాం.

లే ఆఫ్స్ భారత ఐటీ రంగాన్ని కూడా చుట్టుముడుతున్న సమయంలో....'లే ఆఫ్స్ వాంఛనీయం కాదు. కానీ ఆపలేము' అని ఇన్ఫోసిస్ కో ఫౌండర్ గోపాలకష్ణన్ చెప్పారు. ఇంతకు ముందు ఉద్యోగ భద్రతపై ఒక అంచనా ఉండేది. ఇప్పుడు ఉన్నట్టుండి పింక్ స్లిప్ జారీ అయిపోతోంది. కంపెనీలు అర్థం లేని కారణాలు చెప్పి ఇచ్చిన ఆఫర్లను వెనక్కు తీసుకుంటున్నాయి. మన దేశానికి చెందిన వ్యక్తి, అమెరికాలో మైక్రోసాఫ్ట్‌లో పనిచేసిన ఉద్యోగి లింక్డ్ ఇన్‌లో పోస్ట్ చేస్తూ..'20 సంవత్సరాలకు పైగా సంస్థకు విశ్వాసంగా పనిచేసినా తొలగించారు' అని బాధను వ్యక్తం చేశారు.

ప్రపంచవ్యాప్తంగా కంపెనీ యాజమాన్యాల్లో మాంద్యం భయం పెరిగింది. వరుసగా రెండు త్రైమాసికాల్లో క్షీణిస్తున్న స్థూల దేశీయ ఉత్పత్తి (జిడిపి) ఆధారంగా మాంద్యాన్ని నిర్ణయిస్తున్నారు. ఆర్థిక మాంద్యం లోకి వెళ్లడానికి ఎక్కువ అవకాశాలు ఉన్న దేశాలు- అమెరికా, కెనడా, బ్రిటన్, జర్మనీ, జపాన్, సౌత్ కొరియా, యూరప్ దేశాలు. అయితే ఏ ఒక్క రంగమో కుంటుపడితే అది మాంద్యంగా చెప్పలేం. ముఖ్యమైన ఆర్థిక కార్యకలాపాలన్నీ మందకొడిగా సాగుతుంటేనే మాంద్యంగా చెప్పవచ్చు.

భారత్ ఐటీ కంపెనీలపై ప్రభావం...

భారత్ ఐటీ రంగంలో కన్సల్టెన్సీ సేవలే అధికం. గ్లోబల్ ఔట్ సోర్సింగ్ మార్కెట్‌లో భారత్ ఐటీ కంపెనీల వాటా 56 శాతం. సాధారణంగా పాశ్చాత్య దేశాల్లో సేవా రంగంలో పనిచేసే వారికి చెల్లించాల్సిన జీతాలు అధికంగా ఉంటాయి. ఆ కారణంగా పాశ్చాత్య దేశాలు భారత్‌లో పనిచేసే ఐటి కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకుని కన్సల్టెన్సీ సేవలు పని జరిపిస్తాయి. ఆ విధంగా విదేశీ ప్రాజెక్టుల మీద ఆధారపడే ఐటి కంపెనీలే భారత్‌లో అధికం. అలాంటి పరిస్థితుల్లో పాశ్చాత్య దేశాలలో కనిపిస్తున్న ఆర్థిక మాంద్య ధోరణి భారత్ కంపెనీలలో ఆందోళనను కలిగిస్తోంది. భారత్ ఐటీ కంపెనీలకు ఎక్కువగా ప్రాజెక్ట్స్ వచ్చేది అమెరికా, యూరోప్ దేశాల నుండే. రష్యా - ఉక్రెయిన్ యుద్ధం తర్వాత విదేశాలనుండి భారత్ కు ప్రాజెక్ట్స్ తగ్గిపోయాయి.ఆర్థిక సంక్షోభం వల్ల కూడా ప్రాజెక్టులు కొంత తగ్గుముఖం పట్టాయి. ఖర్చును తగ్గించుకునే నిమిత్తం ఐటీ కంపెనీలు చర్యలు మొదలుపెట్టాయి. కొత్త నియామకాల శాతం తగ్గడం, జీతాల పెంపును వాయిదా వేయడం, ప్రమోషన్ ఇచ్చి కూడా జీతాలను పెంచకపోవడం, వేరియబుల్ పే ఇవ్వకపోవడం లేక వాయిదా వెయ్యటం.... ఉద్యోగం నుండి తొలగించడానికి మరో పార్శ్వం. గత ఆరు నెలలుగా భారత్ స్టార్ట్ అప్ కంపెనీల మీద ఈ ప్రభావం ఎక్కువగా పడింది. సంస్థ నిర్వహణకు అవసరమయ్యే ద్రవ్యాన్ని సమకూర్చుకోవడానికి ప్రాధాన్యతని స్తున్నాయి. 2022లో 1800 మందిని భారత్ స్టార్టప్ కంపెనీలు ఉద్యోగాల నుండి తొలగిం చాయి.

-ఎస్‌విఎం. నాగ గాయత్రి,
ఫోన్ : 9440465797

★

సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం !

సిపిఎం

న్యూఢిల్లీ : భారత ఎన్నికల కమిషన్ నియామకంపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును సిపిఎం స్వాగతించింది. ప్రధాని, లోక్‌సభలో ప్రతిపక్ష నేత లేదా అతిపెద్ద ప్రతిపక్ష పార్టీ నేత, భారత ప్రధాన న్యాయమూర్తిలతో కూడిన కమిటీ సలహాపై భారత ఎన్నికల కమిషనర్లను భారత రాష్ట్రపతి నియమించాలంటూ సుప్రీంకోర్టు తన ప్రాథమిక తీర్పులో ఆదేశించింది. పార్లమెంట్ ఇందుకు సంబంధించిన చట్టాన్ని చేసే వరకు ఈ పద్ధతి అమలు చేయాలని పేర్కొంది. స్వతంత్ర అథారిటీని, రాజ్యాంగంలోని 324వ అధికరణ కింద స్వేచ్ఛగా, సక్రమంగా ఎన్నికలు నిర్వహించే బాధ్యత కలిగిన ఎన్నికల కమిషన్ పనితీరును బలోపేతం చేసే దిశగా ఇదొక ముందడుగు అని సిపిఎం పొలిట్‌బ్యూరో వ్యాఖ్యానించింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. కార్యనిర్వాహక వర్గం యొక్క అన్ని రకాల అణచివేతలకు ఎన్నికల కమిషన్ దూరంగా వుండాలని రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది. పారదర్శకమైన, ప్రజాస్వామ్య పద్ధతిలో సిబిఐ డైరెక్టర్, లోక్‌పాల్ నియామకాలకు సంబంధించి పార్లమెంట్ చేసిన చట్టాల తరహాలోనే ఎన్నికల కమిషన్ నియామకం కూడా జరగాలని సిపిఎం ఎప్పుడూ చెబుతూనే వచ్చిందని ఆ ప్రకటన పేర్కొంది.



దేశం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సైన్సే మార్గం

- ముగిసిన కెఎస్ఎస్‌పి పాదయాత్ర

తిరువనంతపురం : 34 రోజుల పాటు సాగిన కేరళ శాస్త్ర సాహిత్య పరిషత్ (కెఎస్ఎస్‌పి) పాదయాత్ర నేషనల్ సైన్స్ డే నాడు తిరువనంతపురంలో ముగిసింది. ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక, సాంస్కృతిక, పర్యావరణ సమస్యలను పరిష్కారానికి సైన్సే మార్గమని కెఎస్ఎస్‌పి స్పష్టం చేసింది. ఆల్ ఇండియా పీపుల్స్ సైన్స్ నెట్‌వర్క్‌కు అనుబంధమైన కెఎస్ఎస్‌పి ఈ పాదయాత్రను 'సైన్స్ ఫర్ పీపుల్స్ వెల్‌ఫెయిర్, సైన్స్ ఫర్ నవ కేరళం' పేరుతో జనవరి 26న కసర్‌గాడ్‌లో ప్రారంభించింది. 12 జిల్లాల్లో 620 కిలోమీటర్ల దూరం మేర ఈ యాత్ర జరిగింది. జనవరి 26న మాజీ జస్టిస్ కె చంద్రు ఈ యాత్రను ప్రారంభించగా, ముగింపు రోజైన మంగళవారం ముఖ్య అతిథిగా పారీ వ్యవస్థాపక సంపాదకులు పి సాయినాథ్ పాల్గొన్నారు. ఈ యాత్ర పొడుగునా వాతావరణ మార్పులు, ఉన్నత విద్యలో సవాళ్లు, మీడియాలో మార్పులు, దళితుల సామాజిక-ఆర్థిక స్థితిగతులపై అధ్యయనాలు.. వంటి అనేక అంశాలపై సెమినార్లు నిర్వహించారు. కేరళలో వరస వామపక్ష ప్రభుత్వాల నిబద్ధత కారణంగా అనేక ప్రపంచ మానవాభివృద్ధి సూచిల్లో ముందు వరసల్లో నిలుస్తుందని కెఎస్ఎస్‌పి ఈ సందర్భంగా ప్రశంసించింది.

ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌దే పైచేయి

మూడు స్థానాల్లో గెలుపు, బిజెపికి రెండు, ఎజెఎస్‌యుకు ఒకటి

న్యూఢిల్లీ :దేశవ్యాప్తంగా ఆరు అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. ఆరు స్థానాల్లో మూడు స్థానాలను కాంగ్రెస్ తన ఖాతాలో వేసుకుంది. గురువారం ప్రకటించిన ఫలితాల ప్రకారం కాంగ్రెస్‌కు మూడు, బిజెపికి రెండు స్థానాలు లభించగా.. ఆల్ జార్ఖండ్ స్టూడెంట్స్ యూనియన్ (ఎజెఎస్‌యు) ఒక స్థానంలో విజయం లభించింది. మహారాష్ట్రలోని పుణే నగరంలో ఉన్న కసబ పేట్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి తొలిసారిగా విజయం సాధించారు. 1955 నుంచి ఈ నియోజకవర్గం బిజెపి అభ్యర్థులు విజయం సాధిస్తూ వస్తున్నారు. ఆ రికార్డును బద్దలు కొడుతూ కాంగ్రెస్ అభ్యర్థి రవీంద్ర ధన్‌గేకర్ బిజెపి అభ్యర్థి హేమంత్ రసనేపై 11 వేలకు పైగా ఓట్లతో విజయం సాధించారు. మహారాష్ట్రలోని పుణే నగరానికి సమీపంలోని పారిశ్రామిక నియోజకవర్గం చించ్‌వాడ్‌ను బిజెపి నిలబెట్టుకుంది. ఇక్కడ బిజెపి అభ్యర్థి అశ్విని జగ్‌తప్ 10,582 ఓట్ల తేడాతో సమీప ఎన్‌సిపి అభ్యర్థి నానా కటేపై విజయం సాధించారు. ఇక పశ్చిమ బెంగాల్ అసెంబ్లీంలో కాంగ్రెస్ ఖాతా ప్రారంభించింది. ఇక్కడ జరిగిన సగర్దిగి నియోజకవర్గం ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. ఇక్కడ అధికార టిఎంసి అభ్యర్థి దెబషిష్ బెనర్జీపై కాంగ్రెస్ అభ్యర్థి బైరాన్ బిస్వాస్ సుమారు 22 వేలకు పైగా ఓట్లతో విజయం సాధించారు. ఇక తమిళనాడులోని ఈరోడ్(తూర్పు) నియోజకవరాన్ని కాంగ్రెస్ నిలబెట్టుకుంది. ఉప ఎన్నికల్లో ఎఐఎడిఎంకె అభ్యర్థి కెఎస్ తెన్నారుసుపై కాంగ్రెస్ అభ్యర్థి ఇవికెఎస్ ఎలాగవన్‌పై 44,722 ఓట్లతో ఘన విజయం సాధించారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని లుమ్లా నియోజవర్గంలో బిజెపి ఆభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జార్ఖండ్‌లోని రాంగఢ్ నియోజవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి బజరంగ్ మహతోపై ఎజెఎస్‌యు పార్టీ అభ్యర్థి సునీతా చౌదరి 22,942 ఓట్లతో విజయం సాధించారు.

మహారాష్ట్రలోని రెండు నియోజకవర్గాలకు ఫిబ్రవరి 26న ఉప ఎన్నికలు జరగ్గా, మిగిలిన వాటికి ఫిబ్రవరి 27న ఉప ఎన్నికలు నిర్వహించారు. రాంగఢ్‌లో ప్రస్తుత ఎమ్మెల్యేపై అనర్హత వేటు పడటంతో ఎన్నికలు జరిగాయి. మిగిలిన ఐదు స్థానాల్లో ప్రస్తుత ఎమ్మెల్యేలు మృతి చెందడంతో ఉప ఎన్నికలు నిర్వహించాల్సి వచ్చింది.

మిశ్రమ ఫలితాలు

(మొదటి పేజీ తరువాయి)

మోతా పార్టీ (టిఎంపి) 13 స్థానాలను గెలుచుకుంది. కాంగ్రెస్ 3స్థానాల్లో విజయం సాధించింది. బిజెపి ప్రభుత్వం గత అయిదేళ్లలో తీవ్ర నిర్బంధం ప్రయోగించడం, తిప్రా పార్టీ కొత్తగా రంగ ప్రవేశం చేసి గిరిజన ఓట్లను చీల్చడం వల్ల వామపక్షాలు ఆశించిన రీతిలో ఫలితాలు సాధించలేకపోయాయని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానించారు. మరోవైపు నాగాలాండ్‌లోనూ ఎన్‌డిపిపితో కలిసిన బిజెపి అధికారాన్ని నిలబెట్టుకోగలిగింది. మొత్తంగా 60 అసెంబ్లీ స్థానాలున్న ఆ రాష్ట్ర అసెంబ్లీలో ఎన్‌డిపిపి-బిజెపి కూటమి 38 సీట్లు గెలుచుకోగా, ఎన్‌పిపి 4, ఎన్‌పిఎఫ్ 2, ఇతరులు 16 స్థానాల్లో గెలుపొందారు. మేఘాలయలో మాత్రం హంగ్ అసెంబ్లీ ఏర్పడింది. ఈసారి ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసిన ఎన్‌పిపి ఏకైక అతిపెద్ద పార్టీగా ఏర్పడింది. కానీ ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజారిటీ పూర్తిగా రాలేదు. ఈ ఎన్నికల ఫలితాల్లో ఎన్‌పిపికి 27స్థానాలు రాగా, బిజెపికి 2, టిఎంసికి 5, కాంగ్రెస్‌కు 5, ఇతరులు 10స్థానాల్లో విజయం సాధించారు. ప్రాంతీయ పార్టీ అయిన యుడిపికి 11సీట్లు వచ్చాయి. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ ఏర్పాటనేది రసవత్తరంగా మారింది.

త్రిసభ్య కమిటీదే అధికారం


(మొదటి పేజీ తరువాయి)

ఉండేందుకు ఎన్నికల కమిషన్‌ను ఒక పావుగా వాడుకోవాలని ఎప్పుడూ ప్రయత్నిస్తుంది. 'ఇసి స్వతంత్రంగా ఉండాలి. అది స్వతంత్రతను క్లెయిమ్ చేయదు. ఆపై అన్యాయంగా ప్రవర్తిస్తుందని పేర్కొంది.'చట్టబద్ధ పాలనకు హామీ ఇవ్వని ఇసి ప్రజాస్వామ్యానికి విరుద్ధం. దాని విస్తృత అధికారాలను చట్టవిరుద్ధంగా, రాజ్యాంగ విరుద్ధంగా ఉపయోగించినట్లయితే, అది ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపుతుంది' అని పేర్కొంది. 'తప్పుడు మార్గాలను సమర్థించలేం. ప్రజల అభీష్టాన్ని ప్రతిబింబించేలా ఎన్నికల ప్రక్రియ స్వచ్ఛతను కాపాడుకోవాల్సిన అవసరముందన్నారు. ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే ఎన్నుకునే విధానమే ప్రజాస్వామ్యం అన్న అబ్రహం లింకన్ నిర్వచనాన్ని ధర్మాసనం ఈ సందర్భంగా ఉటంకించింది. సిబిఐ అధిపతి, లోక్‌పాల్ నియామకాల తరహాలోనే సిఇసి, ఎన్నికల కమిషనర్ల నియామకం జరగాలని సుప్రీం స్పష్టం చేసింది. శక్తివంతమైన తుపాకీ కన్నా ఓటు చాలా శక్తివంతమైనదని జస్టిస్ జోసెఫ్ పేర్కొన్నారు. బలహీనంగా ఉన్న వ్యక్తిని ఎన్నికల కమిషనర్‌గా నియమించలేరని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

సంయుక్త ప్రకటన లేదు

- ఉక్రెయిన్‌పై విభేదాలే కారణం
- పలు అంశాలపై ఏకాభిప్రాయం
- ముగిసిన జి20 విదేశాంగ మంత్రుల సమావేశం

న్యూఢిల్లీ : కీలకమైన అనేక అంశాలపై జి 20 ఏకాభిప్రాయానికి వచ్చిందని విదేశాంగమంత్రి ఎస్.జైశంకర్ తెలిపారు. చర్చల ఫలితాలకు సంబంధించి పత్రాన్ని ఆమోదించినట్లు తెలిపారు. సంయుక్త ప్రకటన విడుదల చేయడంలో వైఫల్యం గురించి పత్రికా సమావేశంలో మాట్లాడుతూ, "అంగీకారం కుదిరిన అంశాలు అనేకం వున్నాయి. బహుముఖవాదం, ఆహారం, ఇంధన భద్రత, వాతావరణ మార్పులు, జెండర్ అంశాలు, అంతర్జాతీయ ఆరోగ్యం, పర్యాటకం వంటి అనేక అంశాలపై అంగీకారం కుదిరింది. గణనీయంగా చర్చలు జరిగాయి. మన మనస్సులు సరిగ్గా కలిస్తే సమిష్టి ప్రకటన వస్తుంది, కానీ ఉక్రెయిన్‌పై అభిప్రాయ భేదాలు అందుకు అడ్డంకిగా మారాయి." అని వ్యాఖ్యానించారు. ఉక్రెయిన్‌పై అభిప్రాయ భేదాలు వున్నా, ఇతర అంశాలపై ఏకాభిప్రాయానికి రాగలిగామని జై శంకర్ తెలిపారు. అన్ని రూపాల్లోని తీవ్రవాదాన్ని జి 20 దేశాలన్నీ ఖండించాయన్నారు. మాదక ద్రవ్యాలపై పోరు కూడా ఈసారి తొలిసారిగా చర్చనీయాంశమైందని చెప్పారు. బహుముఖవాదం, అంతర్జాతీయ పాలన విఫలమవుతున్నాయని ఈ సమావేశాల సందర్భంగా ప్రధాని మోడీ పేర్కొన్నారని మంత్రి తెలిపారు. దీనివల్ల పేద దేశాలే ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నాయన్నారు.



చైనా విదేశాంగ శాఖ మంత్రి క్విన్ గాంగ్‌తో కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్


మనల్ని విడదీస్తున్న అంశాలు కాకుండా కలిపి ఒక్కటిగా వుంచే అంశాలపైన దృష్టి పెట్టాల్సిందిగా విదేశాంగ మంత్రులను ప్రధాని కోరారని జైశంకర్ చెప్పారు. ఆహారం, ఇంధనం, ఎరువుల ధరలు విపరీతంగా పెరిగిపోయి అంతర్జాతీయంగా పేద దేశాలకు తీవ్ర నష్టాన్ని కలగజేస్తున్నాయని అన్నారు.

ఎల్‌ఎసిపై చైనాతో చర్చలు

వాస్తవాధీన రేఖ (ఎల్‌ఎసి) పొడవునా నెలకొన్న పరిస్థితులపై చైనాతో చర్చించినట్లు జై శంకర్ చెప్పారు. చైనాతో నెలకొన్న అసాధారణ సంబంధాలపై కూడా చర్చ జరిగిందని తెలిపారు. విదేశాంగ మంత్రుల సమావేశం సందర్భంగా చైనా విదేశాంగమంత్రి కిన్ గాంగ్‌తో జై శంకర్ విడిగా 45 నిముషాల పాటు ద్వైపాక్షిక సమావేశం జరిపారు. ద్వైపాక్షిక సంబంధాల్లో ఎదురవుతున్న సవాళ్లపై ముఖ్యంగా సరిహద్దుల్లో శాంతి భద్రతలపై ఇరువురు నేతలు దృష్టి కేంద్రీకరించారు.

చైనా, బెలారస్‌ల మధ్య
అవిచ్ఛిన్నమైన స్నేహబంధం !

చైనాలో బెలారస్ అధ్యక్షుడు పర్యటన



బీజింగ్ : చైనాలో మూడు రోజుల అధికార పర్యటన నిమిత్తం వచ్చిన బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకాషెంకోకు చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ సాదరంగా స్వాగతం పలికారు. 2022 సెప్టెంబరులో సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యానికి ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలు అభివృద్ధి చెందిన తర్వాత ఆ దేశాల మధ్య అవిచ్ఛన్నమైన స్నేహ బంధం కొనసాగుతోంది. ఇరువురు దేశాధినేతలు చర్చలు జరిపిన తర్వాత సంయుక్త ప్రకటన విడుదల చేశారు. కొత్త శకంలో బెలారస్, చైనాల మధ్య అన్ని పరిస్థితులను తట్టుకొనగలిగే సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్య సంబంధాలను అభివృద్ధిపరిచే ప్రధాన సూత్రాలపై వారు ప్రకటన చేశారు. వివిధ రంగాల్లో సహకారానికి సంబంధించి పలు పత్రాలపై సంతకాలు చేశారు. అనుకున్న సమయం కన్నా మించి ఇరువురు నేతలు స్నేహపూర్వకంగా చర్చలు జరిపారని బెలారస్ మీడియా పేర్కొంది. ఆర్థికం, వాణిజ్యం, పరిశ్రమలు, వ్యవసాయం, కస్టమ్స్, సైన్స్, టెక్నాలజీ, ఆరోగ్యం, పర్యాటకం, క్రీడలు, అంతర ప్రాంత సహకారంపై ఈ ఒప్పందాలు కుదిరాయి. తైవాన్, జిన్‌జియాంగ్, హాంకాంగ్, మానవ హక్కులు వంటి అంశాలపై చైనా వైఖరికి బెలారస్ గట్టి మద్దతు ఇవ్వడాన్ని జిన్‌పింగ్ అభినందించారు. ఇరు దేశాలు వారి దేశాల్లో అనుసరించే అభివృద్ధి పంథాకు పరస్పరం మద్దతునిచ్చుకోవాలని, వారి వారి కీలకమైన ప్రయోజనాలను పరిరక్షించుకోవాలని, అంతర్గత వ్యవహారాల్లో బయటి జోక్యాన్ని వ్యతిరేకించాలని, వారి సార్వభౌమాధికారం, రాజకీయ భద్రతను కాపాడుకోవాలని జిన్‌పింగ్ పేర్కొన్నారు. ఆర్థిక, వాణిజ్య సహకారాన్ని విస్తరించుకోవడానికి ఉభయ పక్షాలు అంగీకరించాయి.

అదానీ అవినీతిపై జెపిసి

సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అదానీపై వచ్చిన అవినీతి ఆరోపణలకు సంబంధించి ఐదుగురితో సుప్రీంకోర్టు ఉన్నతస్థాయి కమిటీ వేయడం వల్ల అంత ప్రయోజనం ఉండబోదని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ పేర్కొన్నారు. జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి) ఏర్పాటు చేసి అదానీ అవినీతిపై నిగ్గుతేల్చాలని కోరారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సిపిఐ మొదటి నుంచి అదానీపై అవినీతి ఆరోపణలకు సంబంధించి జెపిసి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తోందని, అందువల్ల పార్లమెంటుకు జవాబుదారీగా ఉంటారని పేర్కొన్నారు.

అర్జునుడు మృతి తీరని లోటు

టిడిపి అధినేత చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి నేత, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు మృతి పట్ల టిడిపి అధినేత చంద్రబాబు సంతాపం తెలిపారు. ఆయన మృతి అత్యంత విషాదకరమని, పార్టీకి తీరని లోటు అని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్జునుడు మరణవార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు తెలిపారు. అర్జునుడు మృతి పట్ల పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సంతాపం వ్యక్తం చేశారు. నీతికి, స్నేహానికి నిలువెత్తు నిదర్శనమని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు కొనియాడారు. అర్జునుడు మృతి బాధాకరమని మాజీ మంత్రులు నిమ్మకాయల చినరాజప్ప, కొల్లు రవీంద్ర, నక్కా ఆనంద్ బాబు, ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, మాజీ ఎంపి కంభంపాటి రామ్మోహనరావు, పార్టీ నేతలు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, పంచుమర్తి అనురాధ తదితరులు పేర్కొన్నారు.

రూపాయి మరింత పతనం

ముంబయి : ప్రపంచ మార్కెట్‌లో గత కొద్ది రోజులు స్థిరంగా ఉన్న రూపాయి విలువ ఇటీవల మళ్లీ ఒత్తిడిని ఎదుర్కొంటుంది. గురువారం సెషన్‌లో డాలర్‌తో రూపాయి మారకం విలువ 11 పైసలు కోల్పోయి 82.60కి పడిపోయింది. ఉదయం 82.57 వద్ద తెరుచుకున్న రూపాయి విలువ 82.60 వద్ద నమోదయ్యింది. ఇంతక్రితం సెషన్‌లో 82.49 వద్ద ముగిసింది. దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస పతనం, ఎఫ్ఐఐలు తరలిపోవడం, ఎగుమతుల్లో తగ్గుదల తదితర అంశాలు రూపాయిని ఒత్తిడికి గురి చేస్తున్నాయి.

గ్లోబల్ అగ్రికల్చరల్ ఎకనామిక్ అవార్డుకు జయతీఘోష్ ఎంపిక



న్యూఢిల్లీ : ప్రముఖ ఆర్థిక విశ్లేషకురాలు, జెఎన్‌యు మాజీ ప్రొఫెసర్ జయతి ఘోష్ గ్లోబల్ అగ్రికల్చరల్ ఎకనామిక్స్ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ ఏడాదికి గాను ప్రతిష్టాత్మక పెన్ /జెకె గాల్‌బ్రైత్ అవార్డు ఆమెను వరించినట్లు అగ్రికల్చరల్ అండ్ అప్లైడ్ ఎకనామిక్స్ అసోసియేషన్ (ఎఎఇఎ) ప్రకటించింది. జయతీఘోష్ ప్రస్తుతం యూనివర్శిటీ ఆఫ్ మసాచుసెట్స్ అమ్హెర్స్ట్‌లో ప్రొఫెసర్‌గా ఉన్నారు. పరిశోధన, విద్య, ప్రజాసేవలో విజయాలను సాధించిన వారిని కెనడియన్ ఆర్థిక వేత్త అయిన జాన్ కెన్నెత్ గాలబ్రైత్ పేరు మీద ఈ అవార్డుతో సత్కరిస్తుంటారు. ఘోష్ గతేడాది ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ స్థాపించిన 'ఎఫెక్టివ్ మల్టీలెటరలిజం'పై ఉన్నత స్థాయి సలహా మండలిలోనూ నియమితులయ్యారు. ఆమె కార్మికులు, మహిళలు, ఆర్థిక శాస్త్ర అభివృద్ధిపై అనేక వ్యాసాలు, 20కి పైగా పుస్తకాలను రచించారు. 2023-24 బడ్జెట్‌లో సామాజిక వ్యయం, గ్రామీణ పేదల సంక్షేమానికి చోటు కల్పించలేదని విమర్శనాత్మకంగా రాశారు.

సుస్మితాసేన్‌కు గుండెపోటు



బాలీవుడ్ నటి, మాజీ విశ్వసుందరి సుస్మితా సేన్ గుండెపోటుకు గురయ్యింది. రెండు రోజుల క్రితం ఇది జరిగింది. ఈ విషయాన్నీ ఆమె స్వయంగా అభిమానులతో పంచుకుంది. 'నేను రెండు రోజుల క్రితం గుండెపోటుకి గురయ్యాను. వైద్యులు యాంజియోప్లాస్టీ చేశారు. అలాగే గుండె లోపల స్టెంట్ అమర్చారు. నాకు వైద్యం అందించిన కార్డియాలజిస్ట్ ఆందోళన చెందాల్సిన అవసరం ఏమీ లేదని వెల్లడించారు. ఈ ప్రమాదం నుండి నన్ను బయట పడేలా చేసిన చాలామందికి కృతజ్ఞతలు చెప్పాలి. ఇక ఈ పోస్ట్ ఇప్పుడు ఎందుకు పెడుతున్నాను అంటే.. నేను బాగానే ఉన్నాను అన్న గుడ్ న్యూస్‌ను నా అభిమానులతో, అనుచరులతో పంచుకోవాలనుకున్నాను. అందుకే ఈ విషయం మీకు చెప్తున్నాను' అంటూ చెప్పుకొచ్చింది. ఆమె త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ కామెంట్స్ పెడుతున్నారు.

మళ్లీ క్యూ కట్టిన బ్యాటర్స్

- పుజారా అర్ధసెంచరీ
- లియాన్‌కు ఎనిమిది వికెట్లు
- ఆసీస్ లక్ష్యం 76పరుగులు

ఇండోర్: ఆస్ట్రేలియా స్పిన్నర్ నాథన్ లియాన్ దెబ్బకు టీమిండియా బ్యాటర్స్ రెండో ఇన్నింగ్స్‌లోనూ చేతులెత్తేశారు. టెస్ట్ బ్యాటర్ ఛటేశ్వర పుజారా(59) అర్ధసెంచరీ మినహా.. టీమిండియాను ఆదుకొనే మరో బ్యాటర్ కరువయ్యాడు. పర్యాటక జట్టు సీనియర్ స్పిన్నర్ నాథన్ లియాన్ (8/64) దెబ్బకు టీమిండియా రెండో ఇన్నింగ్స్‌లో 163 పరుగులకే ఆలౌటైంది. అంతకుముందు ఆస్ట్రేలియా జట్టు 197పరుగులకు ఆలౌట్ కావడంతో ఆ జట్టుకు 88పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యత లభించింది. దీంతో ఆసీస్ జట్టు 76 పరుగుల లక్ష్యాన్ని మాత్రమే ఛేదించాల్సి వచ్చింది.

ఓవర్ నైట్ స్కోర్ 4వికెట్ల నష్టానికి 156 పరుగులతో గురువారం తొలి ఇన్నింగ్స్‌ను కొనసాగించిన ఆసీస్ జట్టును ఆట ప్రారంభం నుంచే టీమిండియా బౌలర్లు కట్టడి చేశారు. కామెరూన్ గ్రీన్(19), హాండ్స్‌కాంబ్(19) ఔటయ్యాక ఆసీస్ లోయర్ ఆర్డర్ బ్యాటర్స్ క్యూ కట్టారు. క్యారీ(3), స్టార్క్(1), లియాన్(5), మర్ఫీ(0)ను స్వల్ప స్కోర్‌కే పెవీలియన్‌కు పంపడంలో భారత బౌలర్లు సఫలమయ్యారు. దీంతో ఆసీస్ తొలి ఇన్నింగ్స్ 197పరుగుల వద్ద ముగిసింది. జడేజాకు నాలుగు, అశ్విన్, ఉమేశ్‌కు మూడేసి వికెట్లు దక్కాయి.

అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియా ఓపెనర్లు శుభ్‌మన్(5), రోహిత్(12) ఘోరంగా విఫలమయ్యారు. ఆసీస్ స్పిన్నర్ లియాన్ ధాటికి భారత బ్యాటర్లు ఒక్కొక్కరిగా పెవీలియన్‌కు చేరారు. పుజారా అర్ధసెంచరీ మాత్రమే ఆసీస్ బౌలర్లను సమర్ధవంతంగా ఎదుర్కొన్నాడు. చివరకు లెగ్ స్లిప్‌లో ఆసీస్ కెప్టెన్ స్టీవ్ స్మిత్ పట్టిన ఓ అద్భుత క్యాచ్‌కు ఔటయ్యాడు.



పుజారా (59 పరుగులు)



లియాన్ (8వికెట్లు)

లియాన్‌కు ఎనిమిది వికెట్లు...

స్పిన్నర్లకు అనుకూలిస్తున్న ఇండోర్ పిచ్‌పై నాథన్ లియాన్ చెలరేగాడు. ఎనిమిది వికెట్ల ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. రవిచంద్రన్ అశ్విన్ (16)ను ఎల్బీగా ఔట్ చేసి ఐదు వికెట్ల ఫీట్ సాధించాడు. భారత్‌పై అతను ఐదు వికెట్ల ప్రదర్శన చేయడం ఇది తొమ్మిదోసారి. మొత్తమ్మీద 23.3 ఓవర్లు వేసిన లియాన్ 64పరుగులు మాత్రమే ఇచ్చి ఎనిమిది వికెట్లు పడగొట్టాడు. అలాగే నాథన్ లియాన్ ఎక్కువసార్లు ఔట్ చేసిన భారత బ్యాటర్లలో పుజారా ముందు వరుసగా ఉన్నాడు. లియాన్ 13సార్లు పుజారాను ఔట్ చేశాడు.

స్కోర్‌బోర్డు...

భారత్ తొలి ఇన్నింగ్స్: 109పరుగుల

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్: 196పరుగులు

భారత్ రెండో ఇన్నింగ్స్: రోహిత్ (ఎల్‌బి)లియాన్ 12, శుభ్‌మన్ (బి) లియాన్ 5, పుజారా (సి)స్మిత్ (బి) లియాన్ 59, కోహ్లి (ఎల్‌బి)కుహ్నెమన్ 13, జడేజా (ఎల్‌బి)లియాన్ 7, శ్రేయస్ (సి)ఖవాజా (బి)స్టార్క్ 26, శ్రీకర్ భరత్ (బి)లియాన్ 3, అశ్విన్ (ఎల్‌బి)లియాన్ 16, అక్షర్ పటేల్ (నాటౌట్) 15, ఉమేశ్ (సి)గ్రీన్ (బి)లియాన్ 0, సిరాజ్ (బి)లియాన్ 0, అదనం 7. (60.3ఓవర్లలో ఆలౌట్) 163పరుగులు. **వికెట్ల పతనం:** 1/15, 2/32, 3/54, 4/78, 5/113, 6/118, 7/140, 8/155, 9/155, 10/163 **బౌలింగ్:** స్టార్క్ 7-1-14-1, కుహ్నెమన్ 16-2-60-1, లియాన్ 23.3-1-64-8, మర్ఫీ 14-6-18-0

ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్‌గా మెగ్ లానింగ్

రేపటినుంచే మహిళల ప్రిమియర్ లీగ్

ముంబయి: మహిళల ప్రిమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్) ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్‌గా టి20 ప్రపంచకప్ టైటిల్ విజేత ఆస్ట్రేలియా కెప్టెన్ మెగ్ లానింగ్ నియమింపబడింది. ఈ విషయాన్ని ఆ ఫ్రాంచైజీ గురువారం ట్విటర్ వేదికగా వెల్లడించింది. ఇక వైస్ కెప్టెన్‌గా జెమామీ రోడ్రిగ్స్‌ను నియమిస్తున్నట్లు వెల్లడించింది. ఢిల్లీ జట్టు డబ్ల్యుపిఎల్‌లో తొలి లీగ్ మ్యాచ్‌ను 5న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తలపడనుంది. ఈ సందర్భంగా 30ఏళ్ల లానింగ్ మాట్లాడుతూ.. ఆరంభ డబ్ల్యుపిఎల్ ఢిల్లీ ఫ్రాంచైజీకి కెప్టెన్‌గా ఎంపిక చేసినందుకు ధన్యవాదాలు తెలిపింది. లానింగ్ కెరీర్‌లో 132 టి20 మ్యాచ్‌ల్లో 36.61 యావరేజ్‌తో 3,405పరుగులు చేసింది. స్ట్రయిక్‌రేట్ 116.37. ఆస్ట్రేలియా జట్టు తరఫున 100 అంతర్జాతీయ టి20 మ్యాచ్‌లు ఆడింది. ఐదు జట్ల మధ్య జరిగే డబ్ల్యుపిఎల్‌లో ఆస్ట్రేలియాకు చెందిన ముగ్గురు ప్లేయర్స్ కెప్టెన్లుగా ఎంపికయ్యారు. వీరిలో బెత్ మూనీ, అలెసా హీలీ వ్యవహరిస్తున్నారు.

డబ్ల్యుపిఎల్ ఫ్రాంచైజీ కెప్టెన్లు..

ఢిల్లీ క్యాపిటల్స్	**: మెగ్ లానింగ్(ఆస్ట్రేలియా)**
రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు	**: స్మృతి మంధాన**
యుపి వారియర్స్	**: అలైస్సా హీలీ(ఆస్ట్రేలియా)**
ముంబయి ఇండియన్స్	**: హర్మన్‌ప్రీత్ కౌర్**
గుజరాత్ జెయింట్స్	**: బెత్ మూనీ(ఆస్ట్రేలియా)**

లాంగ్‌జంప్‌లో జెస్విన్ జాతీయ రికార్డు



బళ్లారి: 2వ ఇండియన్ ఓపెన్ జంప్స్ కాంపిటీషన్‌లో జెస్విన్ అల్డ్రిన్ జాతీయ రికార్డును తిరగరాసాడు. గురువారం జరిగిన లాంగ్‌జంప్ 3వ ప్రయత్నంలో జస్విన్ 8.42మీ. జంప్ చేసి మురళీ శ్రీశంకరన్ పేరిట ఉన్న 8.36మీ. రికార్డును బ్రేక్ చేశాడు. తమిళనాడులోని తూతుకుడికి చెందిన జస్విన్ నెలకొల్పిన జాతీయ రికార్డును అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ట్విటర్ వేదికగా అధికారికంగా ధృవీకరిస్తూ.. అతనికి శుభాకాంక్షలు తెలిపింది.

దక్షిణాఫ్రికా గెలుపు

సెంచూరియన్: తొలిటెస్ట్‌లో ఆతిథ్య దక్షిణాఫ్రికా జట్టు 87పరుగుల తేడాతో వెస్టిండీస్‌పై విజయం సాధించింది. సూపర్‌స్పోర్ట్ పార్క్ వేదికగా జరిగిన తొలిటెస్ట్‌లో మూడోరోజు కగిసో రబడా ఆరు వికెట్లతో చెలరేగడంతో 247పరుగుల లక్ష్యంతో గురువారం ఆటను కొనసాగించిన విండీస్ జట్టు 159పరుగులకే కుప్పకూలింది. బ్లాక్‌వుడ్(79) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించాడు. దీంతో రెండు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో దక్షిణాఫ్రికా 1-0 ఆధిక్యతలో నిలవగా.. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ మార్క్రమ్‌కు లభించింది. రెండో, చివరి టెస్ట్ 8నుంచి జోహాన్స్‌బర్గ్ వేదికగా ప్రారంభం కానుంది.

రెస్టాఫ్ ఇండియా 484ఆలౌట్

గ్వాలియర్: ఇరానీ ట్రోఫీలో రెస్టాఫ్ ఇండియా జట్టు భారీస్కోర్‌ను నమోదు చేసింది. తొలిరోజు జైస్వాల్(213), అభిమన్యు ఈశ్వరన్(154) సెంచరీలతో కదం తొక్కగా.. రెండోరోజై గురువారం యశ్ ఢుల్(55) అర్ధశతకంతో మెరిసాడు. ఆ తర్వాత లోయర్ ఆర్డర్స్ బ్యాటర్స్ నిరాశపరచడంతో రెస్టాఫ్ ఇండియా తొలి ఇన్నింగ్స్ 484పరుగుల వద్ద ముగిసింది. ఆవేశ్ ఖాన్‌కు నాలుగు, అనుభవ్ అగర్వాల్, కార్తికేయకు రెండేసి వికెట్లు దక్కాయి. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన మధ్యప్రదేశ్ జట్టు రెండోరోజు ఆట ముగిసే సమయానికి 3 వికెట్ల నష్టపోయి 112పరుగులు చేసింది.

అదానీ అక్రమాలపై కమిటీ

సుప్రీంకోర్టు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

అదానీ-హిండెన్ బర్గ్ వివాదం విషయంలో సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. దీనిపై విచారణ జరిపించేందుకు నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ అభయ్ మనోహర్ సప్రే నేతృత్వంలో ఆరుగురు సభ్యులతో కమిటీ నియమిం చింది. అదానీ-హిండెన్ బర్గ్ వివాదం పై దాఖలైన నాలుగు పిటిషన్ల బ్యాచ్‌ను విచారించిన ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహ, జస్టిస్ జెబి పార్దీవాలాలతో కూడిన అత్యున్నత ధర్మాసనం గురువారం ప్యానెల్‌ను ఏర్పాటు చేసింది. ప్రస్తుత కమిటీకి సప్రే నాయకత్వం వహిస్తుండగా.. ముంబాయి హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ జెపి దేవదత్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ ఛైర్మన్ ఓపి భట్, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకులు నందన్ నీలేకని, బ్యాంకింగ్ దిగ్గజం కెవి కామత్, కార్పొరేట్ న్యాయవాది సోమశేఖర్ సుందరేశన్‌ను కమిటీ సభ్యులుగా నియమించింది. ఈ ప్యానెల్‌కు అన్ని విధాలా సహకారం అందించాలని కేంద్రం, ఆర్థిక చట్టబద్ధమైన సంస్థలు, సెబీ ఛైర్‌పర్సన్‌ను ధర్మాసనం ఆదేశించింది. సెబి నిబంధనలలోని సెక్షన్ 19 ఉల్లంఘన జరిగిందా, స్టాక్ ధరల్లో ఏమైనా అవకతవకలు జరిగాయా అనే దానిపై దర్యాప్తు చేయాలని మార్కెట్ నియంత్రణ సంస్థ సెబిని సుప్రీం కోర్టు ధర్మాసనం ఆదేశించింది. రెండు నెలల్లో విచారణ జరిపి స్టేటస్ రిపోర్టు సమర్పించాలని సెబిని ఆదేశించింది. రెగ్యులేషన్ నిబంధనల ఉల్లంఘన ఉంటే కచ్చితంగా సెబి విచారణ చేపట్టాలని పేర్కొంది. ఈ విషయంలో గతంలో కేంద్రం సీల్డ్ కవర్లో పంపిన ప్రతిపాదనలను సుప్రీం కోర్టు తిరస్కరించింది. తామే ఒక కమిటీని నియమిస్తామని చెబుతూ తీర్పును వాయిదా వేసిన సంగతి తెలిసిందే.

నామినేషన్ ప్రచారంలో పాల్గొంటే నోటీసులా?

ఖండించిన ఫ్యాప్టో

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎన్నికల నామినేషన్, ప్రచారంలో పాల్గొన్నందుకు ప్రభుత్వం షోకాజ్ నోటీసులు జారీ చేయడాన్ని ఫ్యాప్టో ఖండించింది. జి హృదయరాజు, తిమ్మన్నతోపాటు మరికొంతమంది ఉపాధ్యాయులకు ప్రభు త్వం షోకాజ్ నోటీసులు జారీ చేయడాన్ని ఫ్యాప్టో ఛైర్మన్ ఎన్ వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ సిహెచ్ మంజుల గురువారం ఒక ప్రకటనలో తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయులు ఓటింగ్‌లో పాల్గొనడం కూడా నేరమే అని ప్రభుత్వం అభిప్రాయపడు తుందా? అని ప్రశ్నించారు. అభ్యర్థిని ప్రతిపాదిస్తూ పది మంది ఉపాధ్యాయుల సంతకాలు తీసుకుంటారని వారు కూడా నేరస్తులేనా? అని నిలదీశారు. శాసనమండలి ఎన్నికలను మేధావుల సభకు, పెద్దల సభకు జరిగే ఎన్నికలుగా చూడాలని సూచించారు. దీనిని కూడా రాజకీయ కోణంలో చూస్తూ షోకాజ్ నోటీసులు ఇవ్వడం సరికాదని తెలిపారు. ఉపాధ్యాయుల ఓటింగ్‌తో జరిగే ఎన్నికల్లో నామినేషన్ ప్రక్రియలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘం నేతలు పాల్గొనడం గతం నుంచి జరుగుతూ వస్తున్న ప్రక్రియ అని వివరించారు. మునుపెన్న డూ లేనివిధంగా ఉపాధ్యాయులకు నోటీసులు ఇవ్వడం సరికాదని అభ్యంతరం వ్యక్తం చేశారు. తక్షణమే నోటీసులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

నోటీసులు వెనక్కి తీసుకోవాలి : టిఎన్‌యుఎస్

ఉపాధ్యాయ సంఘం నాయకులకు ఇచ్చిన షోకాజ్ నోటీసులను వెనక్కి తీసుకోవాలని టిఎన్‌యుఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మన్నం శ్రీనివాస్, శ్రీరామశెట్టి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయ సంఘాలు మద్దతు ఇవ్వడం, వారికి మద్దతుగా నామినేషన్ ప్రక్రియ, ప్రచారంలో పాల్గొనడం అనేక ఏళ్లుగా కొనసాగుతుందని తెలిపారు. నియంత్రణ కోసం నాయకులకు షోకాజ్ నోటీసులు ఇవ్వడం సరికాదని పేర్కొన్నారు. ఇది ఉపాధ్యాయ సంఘాల హక్కును దెబ్బతీయడమేనని, వెంటనే నోటీసులను ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు.

తప్పనిసరి పరిస్థితుల్లోనే ఆందోళన

- మంత్రుల సమావేశంలో ఉద్యోగ సంఘాల నాయకులు
- ఎమ్మెల్సీ ఎన్నికలకు సహకరించాలని కోరిన మంత్రులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఉద్యోగులకు సంబంధించిన అంశాలపై పిఆర్‌సి సమయంలో ఇచ్చిన హామీ నెరవేర్చనందునే ఉద్యోగులు ఆందోళన బాటపట్టారని, పరిష్కరించే వరకూ విరమించేది లేదని ఉద్యోగ సంఘాల నాయకులు తెలిపారు. గురువారం సాయంత్రం మంత్రి బొత్స నివాసంలో ఉద్యోగ సంఘాల నాయకులతో బొత్సతోపాటు ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఉద్యోగ సంఘాల సమావేశం కోసం నాయకులను చర్చలకు పిలిచినట్లు చెబుతున్నప్పటికీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సహకరించాలనే అంశంపైనే ప్రధానంగా చర్చలు జరిగినట్లు తెలిసింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపికి ఎదురుగాలి వీస్తుందనే సమాచారంతోనే నాయకులు ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపినట్లు తెలిసింది. నాయకుల సమావేశానికి ముందు బొత్స, సజ్జల సెక్రటేరియట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డితో ప్రత్యేకంగా మాట్లాడారు. అనంతరం ఆయనను బయటకు పంపించి బండి శ్రీనివాసరావు, బొప్పరాజుతో మాట్లాడినట్లు తెలిసింది. ఆయా జిల్లాల్లో ఉద్యోగులు, అలాగే వార్డు సెక్రటరీలు తదితరుల ఓట్లతోపాటు పలు అంశాలపై చర్చించినట్లు సమాచారం. వార్డు సెక్రటరీల బదిలీలకు అనుమతిస్తామని చెప్పారని, ఎన్నికల ముందే ఇటువంటి ప్రకటనలు చేయడం ఉద్యోగులను ప్రలోభాలకు గురిచేయడమేనని పలువురు నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని నియోజకవర్గాల్లో ఉద్యోగ సంఘాల నాయకులకు నోటీసులు ఇవ్వడంపైనా మాట్లాడినట్లు తెలిసింది. అది ప్రభుత్వ ఉద్యోగుల నియామవళిలో భాగమని, దాని గురించి పెద్దగా చర్చ అవసరం లేదని సజ్జల, బొత్స అన్నట్లు తెలిసింది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రత్యేక సమావేశం నిర్వహించడంపైనా ఉద్యోగులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఆందోళనకు దిగిన నేపథ్యంలోనే మంత్రులు పిలిచి చర్చించారని నాయకులు ప్రకటించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తామని మంత్రి, సజ్జల తెలపగా, తాము 200 డిమాండ్లు ఇచ్చామని, వాటిల్లో ఒక్కటీ పరిష్కారానికి నోచలేదని ఉద్యోగసంఘం నాయకులు బొప్పరాజు తెలిపారు. తప్పనిసరి పరిస్థితుల్లోనే తాము ఆందోళనకు వెళుతున్నామని పేర్కొన్నారు. ఏప్రిల్ మూడో తేదీ వరకూ వారు కార్యాచరణ ప్రకటించిన సంగతి తెలిసిందే. న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కారం చేయాలని బండి శ్రీనివాసరావు కోరారు. సమావేశం అనంతరం సెక్రటేరియట్ ఉద్యోగుల సంఘం నాయకులు వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపికి మద్దతు ఇస్తున్నామని ప్రకటించారు.

స్పెయిన్‌లో వైద్యుల సమ్మె

మాడ్రిడ్ : మెరుగైన వేతనాలు, పని పరిస్థితులు కోసం స్పెయిన్‌లో వైద్యులు భారీఎత్తున సమ్మె చేశారు. సుమారు 700కు పైగా హెల్త్ సర్వీసెస్ (సెర్మాస్) వైద్యులు దేశ రాజధాని మాడ్రిడ్‌లో బుధవారం భారీ ప్రదర్శన నిర్వహించారు. వారంలో పని గంటలను తగ్గించాలని వైద్యులు డిమాండ్ చేశారు. మాడ్రిడ్ హెల్త్ సర్వీస్ హ్యూమన్ రిసోర్సెస్ డైరెక్టరేట్ (సెర్మాస్) భవనం నుంచి ప్రాంతీయ ప్రభుత్వ ప్రధాన కార్యాలయం ఉన్న ప్యూర్టా డెల్ సోల్‌స్క్వేర్ వరకు ఈ ర్యాలీ చేపట్టారు.

ఒడిషాలోనూ ఒబిసిల సామాజిక-ఆర్థిక సర్వే

భువనేశ్వర్ : ఒడిషాలోనూ ఒబిసిల సామాజిక ఆర్థిక సర్వే నిర్వహించనున్నారు. ఈ సర్వే ప్రక్రియను త్వరలో ప్రారంభించి జులై 12లోగా ముగించాలని ఒడిషా ప్రభుత్వం గురువారం నిర్ణయం తీసుకుంది. దీంతో బీహార్ తరువాత ఒబిసిల సామాజిక, ఆర్థిక పరిస్థితుల వివరాలు సేకరిస్తున్న రెండో రాష్ట్రంగా ఒడిషా నిలవనుంది. ఒబిసిలకు సరైన సౌకర్యాలు కల్పించడం లేదని ఆరోపణలు మధ్య ఒడిషా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర జనాభాలో ఒబిసిల సంఖ్య సుమారు 54 శాతం ఉంటుందని అంచనా. ఒబిసిలకు సరైన సౌకర్యాలు కల్పించడానికే ఈ సర్వేను నిర్వహిస్తున్నట్లు ఒడిషా ప్రభుత్వం తెలిపింది.

కరగని నిధులు

- సామాజిక రంగంలో మరీ తక్కువ ఖర్చు
- విద్యుత్ శాఖలోనే భారీగా అదనపు వ్యయం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఆర్థిక సంవత్సరంలో 11 నెలలు గడిచిపోయినప్పటికీ... అనేక శాఖల్లో వ్యయం ముందుకు సాగడం లేదు. నిధుల కేటాయింపులు భారీగానే ఉన్నప్పటికీ వాటిని విడుదల చేయడంలో ఆర్థికశాఖ జాప్యం కారణంగానే ఈ పరిస్థితి నెలకొంటున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా రెవెన్యూ వ్యయ విభాగంలో ఈ పరిస్థితి నెలకొంది. మొత్తం వ్యయ విభాగాన్ని మూడు రంగాలుగా విభజించి వ్యయాన్ని అమలు చేస్తుంటారు. ఇందులో రెవెన్యూ వ్యయానికి సంబంధించి అత్యంత కీలకమైన సామాజిక రంగంలో వ్యయంలో భారీ తేడా కనిపిస్తుండగా, సాధారణ రంగం, ఎకనామిక్ రంగాల్లో కూడా కేటాయింపులకు, వాస్తవ వ్యయానికి మధ్య అంతరం నెలకొంది.

సామాజిక రంగంలో అత్యంత కీలకమైన శాఖలు ఉన్నాయి. అందులో వైద్యారోగ్యానికి, తాగునీరు, ఇళ్లు, పట్టణాభివృద్ధి రంగాల్లో మెరుగైన వ్యయం నమోదు కాగా, సంక్షేమ రంగంలో మాత్రం వ్యయం అతి తక్కువగా కనిపించింది. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ సంక్షేమ కార్యక్రమాలకు రూ.45,412 కోట్లు కేటాయించగా, జనవరి వరకు కేవలం రూ.23,929 కోట్లు మాత్రమే ఖర్చు చేయగలిగారు. సామాజిక భద్రత, సహాయం, న్యూట్రిషన్ రంగానికి రూ.12,322 కోట్లు కేటాయించగా, రూ.10,875 కోట్లు వ్యయం చేసినట్లు తేలింది. ఉత్పాదక రంగంగా భావించే ఎకనామిక్ రంగంలో వ్యయం ఇంకా రూ.ఐదు వేల కోట్లు వెనుకబడి ఉన్నట్లు కనిపిస్తోంది. వ్యవసాయం, అనుబంధ విభాగానికి సంబంధించి రూ.13,039 కోట్లు కేటాయించగా, ఇప్పటివరకు రూ.10,820 కోట్లు ఖర్చు చేశారు. గ్రామీణాభివృద్ధి శాఖలోని పథకాలకు రూ.14,289 కోట్లు కేటాయించగా, కేవలం రూ.9,253 కోట్లు మాత్రమే జనవరి వరకు వ్యయం జరిగింది.

'నీటిపారుదల' నామమాత్రమే

కీలకమైన నీటిపారుదల రంగంలో కూడా వ్యయం అంతంతమాత్రంగానే ఉంది. మొత్తం నీటిపారుదల రంగానికి రూ.763 కోట్లు కేటాయించగా, రూ.574 కోట్లు మాత్రమే వ్యయం జరిగింది. మేజర్ ఇరిగేషన్‌కు రూ.651 కోట్లు కేటాయించగా, రూ.492 కోట్లు వ్యయం చేసినట్లు కనిపిస్తోంది. విద్యుత్ రంగానికి మాత్రం కేటాయింపుల కన్నా వ్యయం అధికంగా రికార్డయింది. ఈ రంగానికి రూ.9,452 కోట్లు కేటాయించగా, జనవరి వరకు రూ.13,684 కోట్లు ఖర్చు జరిగినట్లు తేలింది. పారిశ్రామిక రంగంలో రూ.1,321 కోట్లు ఖర్చు చేశారు. రవాణా రంగానికి రూ.5,239 కోట్లు కేటాయించగా, రూ.3,595 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. ఇందులో రోడ్లు, వంతెనలకు రూ.1,715 కోట్లు కేటాయించగా, కేవలం రూ.977 కోట్లు మాత్రమే ఖర్చు చేయగలిగారు. రోడ్డు రవాణా విభాగానికి కేటాయించిన రూ.3,387 కోట్లలో రూ.2,535 కోట్లే ఖర్చు చేశారు. పాలనా రంగానికి గుండెకాయ వంటి సచివాలయం, శాసనసభ, న్యాయ, ఎన్నికల విభాగాలకు మాత్రం వ్యయం మెరుగ్గానే ఉన్నట్లు తేలింది. ఈ రంగాలకు రూ.1,080 కోట్లు కేటాయించగా, ఇప్పటివరకు రూ.935 కోట్లు ఖర్చు చేశారు.

ఉద్యోగుల నిధులకూ కోతలే

అనునిత్యం విమర్శలు ఎదుర్కొంటున్న ఉద్యోగుల పింఛన్లకు సంబంధించిన నిధుల వ్యయం కూడా తక్కువగా కనిపించింది. జీతాలు, పదవీ విరమణ అనంతర ప్రయోజనాలు, ఇతర వ్యయానికి బడ్జెట్‌లో రూ.26,083 కోట్లు కేటాయించగా, జనవరి వరకు రూ.16,850 కోట్లు మాత్రమే వ్యయం చేశారు. అంటే నెలకు రూ.2,173 కోట్లు వ్యయం చేయాల్సిన చోట కేవలం రూ.1,686 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు కనిపిస్తోంది.

74 మంది విద్యార్థినులకు అస్వస్థత

ప్రజాశక్తి - పెద్దదోర్నాల, పల్నాడు

పలువురు విద్యార్థినులు వాంతులు, విరేచనాలు, జర్వాలతో అస్వస్థతకు గురైన ప్రకాశం జిల్లా దోర్నాల, పల్నాడు జిల్లాలో గురువారం చోటు చేసుకుంది. మొత్తం 74 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. అందిన సమాచారం మేరకు..ఏకలవ్య బాలికల మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో మొత్తం 460 మంది విద్యార్థినులు చదువుకుంటున్నారు. తరగతులకు హాజరైన 38 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. 11 మందిని దోర్నాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా మిగతా వారికి పాఠశాలలోనే చికిత్స అందించారు. మరమ్మతు అనంతరం పాఠశాలలోని బోరు నుంచి ఆర్ఒ ప్లాంట్‌కు సరఫరా చేసిన నీటిని తాగడం వల్లే విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారని అధికారులు చెబుతున్నారు.

అయితే విద్యార్థినులు మాత్రం తమకు బుధవారం స్నాక్స్‌లో గుగ్గిళ్లు ఇచ్చారని, అవి తినడం వల్లే ఇలా జరిగిందని చెబుతున్నారు. పల్నాడు జిల్లా శావల్యాపురం మండలంలో స్థానిక జెడ్‌పి బాలికల పాఠశాలలో సాంబారు బాత్, టమాటా చట్నీ పెట్టారు. మొత్తం 137 మంది భోజనం చేయగా అరగంట తర్వాత 36 మంది అస్వస్థతకు గురయ్యారు. 23 మంది విద్యార్థులు నీరసంగా ఉండడంతో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఎంఇఒ సాంబశివరావు, హెచ్‌ఎం జె.శ్రీనివాసరావుకు పల్నాడు జిల్లా కలెక్టర్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. గోరుముద్ద పథకం మండల స్థాయి అధికారిని సస్పెండ్ చేశారు.

అప్పటి కేసును కొట్టేయలేం: హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

నెల్లూరు-ప్రకాశం-చిత్తూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుంచి 2017లో ఎమ్మెల్సీగా వై శ్రీనివాసులురెడ్డి ఎన్నికను సవాల్ చేసిన పిటిషన్‌ను కొట్టేయాలని ఆయన దాఖలు వ్యాజ్యాన్ని హైకోర్టు కొట్టేసింది. ఆయన ఎన్నికను సవాల్ చేస్తూ పట్టాభిరామిరెడ్డి దాఖలు చేసిన ఎన్నికల పిటిషన్‌ను కొట్టేయాలన్న శ్రీనివాసులు రెడ్డి అనుబంధ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. తిరిగి ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిందని చెప్పి గత ఎన్నికపై దాఖలైన పిటిషన్‌ను నిరర్థకంగా ప్రకటించలేమని ప్రకటించింది. క్రిమినల్ కేసు ఉన్న విషయాన్ని శ్రీనివాసులురెడ్డి గోప్యంగా ఉంచి గత ఎన్నికల్లో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారని పట్టాభిరామిరెడ్డి ఆరోపణ. దీనిని కొట్టేయాలని శ్రీనివాలురెడ్డి వేసిన పిటిషన్‌ను కొట్టేస్తూ న్యాయమూర్తి జస్టిస్ డివిఎస్ఎస్ సోమయాజులు ఉత్తర్వులు జారీ చేశారు. తాజాగా ఎన్నికల కమి షన్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నిక లకు నోటిఫికేషన్ జారీ చేసినందున గత ఎన్నిక లపై పట్టాభి పిటిషన్‌ను కొట్టేయాలన్న అభ్యర్థన ను తోసిపుచ్చారు. ఆరోపణలపై చట్ట ప్రకారం విచారణ చేసి తీర్పు చెబుతామని ప్రకటించారు.

హోంగార్డులకు ఊరట

పోలీస్ కానిస్టేబుల్ నియామక ప్రక్రియలో హోంగార్డులను ప్రత్యేక కేటగిరిగా పరిగణిం చాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రిలిమ్స్ మెరిట్ ఆధారంగా దేహదారుఢ్య పరీక్షకు వారిని అనుమతించాలంది. ఈ మేరకు పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డుకు జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర రావు ఉత్తర్వులు జారీ చేశారు. తమను ప్రత్యేక క్యాటగిరిగా పరిగణించేలా ఉత్తర్వులు ఇవ్వాలంటూ గుంటూరు జిల్లాకు చెందిన హోం గార్డులు చింతా గోపి ఇతరులు వేసిన పిటిషన్‌లో ఈ ఉత్తర్వులు వెలువడ్డా యి. పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు జారీ చేసిన నోటిఫికేషన్ లో ఒసిలకు 80 శాతం, ఒబిసిలకు 70 శాతం, ఎస్‌సి, ఎస్‌టిలకు 60 మార్కులు కటాఫ్‌గా నిర్ణయించి, ఆ మేర దేహదారుఢ్య పరీక్షకు ఎంపిక చేశారని పిటిషనర్ న్యాయవాది హైకోర్టు దృష్టికి తెచ్చారు. దీనిపై హైకోర్టు స్పందిస్తూ... హోంగార్డులను ప్రత్యేక కేటగిరిగా పరిగణించి కటాఫ్ మార్కులతో సంబంధం లేకుండా ప్రిలిమ్స్ మెరిట్ ఆధారంగా వారిని దేహదారుఢ్య పరీక్షలకు అనుమతించాలని బోర్డును ఆదేశించింది. విచారణను 2 వారాలకు వాయిదా వేశారు. ఈలోగా కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులను ఆదేశించింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68